TELANGANA RISING
CURE - PURE - RARE

www.hamsakalam.com
PRGI: TGTEL/26/A3129
సంచలన తెలుగు దినపత్రిక
# హంస కలం వార్త
HAMSA KALAM VARTA
చీఫ్ ఎడిటర్: వడ్ల మధుసూదన్ చారి



EDITOR :VADLA MADHUSUDHAN CHARY MEDCHAL /MALKAJGIRI VOLUME:1 ISSUE:4 TUESDAY ,MAY 12,2026 PAGES:8 COST: 4 /-

ఎడిటర్ : వడ్ల మధుసూదన చారి మేడ్చల్ /మల్కాజిగిరి సంపుటి : 1 సంచిక : 4 మంగళవారం 12 మే 2026 పేజీలు :8 వెల: 4/-

# విద్యా విధానాన్ని అధ్యయనం చేయడానికి ఫిన్‌లాండ్ పంపించాం



•అవసరమైతే మరిన్ని దేశాలకు పంపించి ఉత్తమ
•విద్యావిధానాలను అమలు చేస్తామని హామీ
•విద్య ద్వారానే సమాజంలో మార్పు తీసుకు రాగలమన్న రేవంత్ రెడ్డి
•అందుకే విద్యాశాఖను తాను నిర్వహిస్తున్నట్లు వెల్లడి

( హంసకలం వార్త ): విదేశాల్లో అమల్లో ఉన్న విద్యావిధానాలను అధ్యయనం చేయడానికి 25 మంది టీచర్లను ఫిన్‌లాండ్‌కు పంపించామని, అవసరమైతే మరిన్ని దేశాలకు పంపించి ఉత్తమ విద్యావిధానాలను తెలంగాణలో అమలు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన విద్యావారోత్సవాల కార్యక్రమంలో మాట్లాడుతూ, విద్యావ్యవస్థకు సంబంధించి రూ. 1,100 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు తీసుకురాగలమని, అందుకే విద్యాశాఖను తానే నిర్వహిస్తున్నానని అన్నారు. విద్యా వ్యవస్థలో తెలంగాణ దశాబ్దాలుగా వివక్షకు గురైందని అన్నారు. అందుకే 1969లో తెలంగాణ ఉద్యమం వచ్చిందని, నాటి నుంచి నాలుగున్నర దశాబ్దాలు పోరాడి తెలంగాణను సాధించుకున్నామని తెలిపారు.

వివరాలు 2లో..

# ఏపీకి అడిగినన్ని నిధులు ఇస్తున్నారు..



## తెలంగాణకు ఏం ఇచ్చారు?

-జనగణన ఫారమ్‌లలో లోపాలు ఉన్నాయన్న పొన్నం -బీసీలను విస్మరించారని విమర్శ
-గత 12 ఏళ్లలో తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమని సవాల్

( హంసకలం వార్త ): కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణన, హౌస్ హోల్డ్ సర్వే ఫారమ్‌లలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సర్వే ఫారమ్‌లో కేవలం ఎస్సీ, ఎస్టీ అనే ఆప్షన్లు మాత్రమే ఉన్నాయని, మెజారిటీ జనాభా కలిగిన బీసీల ప్రస్తావనే లేకపోవడం వారిని విస్మరించడమేనని మండిపడ్డారు. బీసీల అభివృద్ధికి కులగణన అత్యవసరమని, కేంద్రం ఈ విషయంలో వివక్ష చూపుతోందని ఆయన విమర్శించారు. 2లో..

## ఇప్పటి వరకు చర్యలేవి? బండి భగీరథ్ అంశంపై డీజీపీని ప్రశ్నించిన సీఎం రేవంత్ రెడ్డి




8న ఫిర్యాదు వస్తే చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్న
కేసులో సమగ్ర విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశం
కేసు వివరాలను సీఎంకు వివరించిన డీజీపీ సీవీ ఆనంద్

2

## తమతో కలిసి రావాలన్న మోదీ వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి స్పందన



●తమతో కలిసి రావాలని రేవంత్ కు చెప్పిన మోదీ
●కేంద్రంతో కలిసి పనిచేసేందుకు సిద్ధమన్న రేవంత్ రెడ్డి
●ప్రజల సంక్షేమం కోసం ఇచ్చిపుచ్చుకునే ధోరణి అవసరమని వ్యాఖ్య

## తెలంగాణ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి నియామకం



-ఆరుగురు సభ్యులను కూడా నియమించిన ప్రభుత్వం
-సభ్యుల్లో కాసోజు శంకరమ్మ, చిట్యాల శ్వేత తదితరులు
-ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

( హంసకలం వార్త ): తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి నియమితులయ్యారు.

## మే 20 నుంచి టీఆర్ఎస్ జెండా పండుగలు




-నెల రోజుల పాటు వాడవాడలా టీఆర్ఎస్ జెండా పండుగలు
-రాజధాని నుంచి గ్రామస్థాయి వరకు జెండా పండుగ
-పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జెండా పండుగ 2

## మహబూబ్‌నగర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురి మృతి



వివరాలు 2లో..

## మోదీ చేసిన 'ఎంఎంసీ' వ్యాఖ్యలపై వీహెచ్ ఫైర్



-ముస్లిం లీగ్ - మావోయిస్టు కాంగ్రెస్ అని వ్యాఖ్యానించిన మోదీ
-మోదీ వ్యాఖ్యలు కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీశాయన్న వీహెచ్
మోదీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్

( హంసకలం వార్త ): ప్రధాని నరేంద్ర మోదీ చేసిన 'ఎంఎంసీ' (ముస్లిం లీగ్ - మావోయిస్టు కాంగ్రెస్) వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో పెద్ద దుమారాన్నే రేపుతున్నాయి. నిన్న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయగా... నేడు ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు (వీహెచ్) ఘాటుగా స్పందించారు. ప్రధాని మోదీ కాంగ్రెస్ పార్టీని మావోయిస్టులతో ముడిపెట్టడాన్ని వీహెచ్ తీవ్రంగా ఖండించారు. హింస కారణంగానే 2లో..

# బండి సంజయ్ కుమారుడిపై కేసు..



## స్పందించిన తెలంగాణ బీజేపీ చీఫ్

-బండి భగీరథ్‌పై నమోదైన కేసుతో బీజేపీకి సంబంధం లేదని స్పష్టీకరణ
-ఈ విషయం బండి సంజయ్ కుటుంబంలో జరిగిందని వ్యాఖ్య
-బండి సంజయ్ కుటుంబ ప్రమేయం ఉంటే విచారణ జరిపించాలన్న బీజేపీ చీఫ్

( హంసకలం వార్త ): కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ తనయుడు బండి భగీరథ్‌పై నమోదైన కేసుతో బీజేపీకి సంబంధం లేదని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పష్టం చేశారు. 2లో..

# నన్ను రాజకీయంగా ఎదుర్కోలేకే తప్పుడు ప్రచారం చేస్తున్నారు

●నాపై కుట్ర జరుగుతోందంటూ బండి సంజయ్ భావోద్వేగం
●కుమారుడిపై పోక్సో కేసు నమోదు కావడంపై స్పందన
●రాజకీయంగా ఎదుర్కోలేకే దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపణ
●సికింద్రాబాద్ సభలో వేదికపై కంటతడి పెట్టుకున్న బండి సంజయ్



( హంసకలం వార్త ): కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సభా వేదికపై తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తనపై కొందరు కుట్రలు పన్నుతున్నారని, రాజకీయంగా ఎదుర్కోలేకే తన కుటుంబంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2

## తమతో కలిసి రావాలన్న మోదీ వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి స్పందన

రాష్ట్ర అభివృద్ధి కోసం రాజకీయాలను పక్కన పెట్టి కేంద్రంతో కలిసి పనిచేసేందుకు తాము సిద్ధమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'గుజరాత్ కు ఇచ్చినంత తెలంగాణకు కూడా ఇస్తాం. మాతో కలిసిరండి' అని ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపును స్వాగతిస్తూ, పార్టీల ఐడియాలజీలు వేరైనా ప్రజల సంక్షేమం కోసం 'గివ్ అండ్ టేక్' (ఇచ్చిపుచ్చుకునే) ధోరణి అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా విజన్ 2047, 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యాలను చేరుకోవడానికి కేంద్రంతో కలిసి నడుస్తామని రేవంత్ చెప్పారు. ఎన్నోసార్లు కలిసినా కేంద్ర నుంచి ఆశించిన మద్దతు రాలేదని రేవంత్ అన్నారు. ప్రధాని 2 గంటల పాటు సమయం ఇస్తే తమ ప్రణాళికలను వివరిస్తామని చెప్పారు.

## ఇప్పటి వరకు చర్యలేవి?: బండి భగీరథ్ అంశంపై డీజీపీని ప్రశ్నించిన సీఎం రేవంత్ రెడ్డి

కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ నెల 8వ తేదీన ఫిర్యాదు వస్తే ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని డీజీపీ సీవీ ఆనంద్‌ను ప్రశ్నించారు. ఈ కేసులో వెంటనే విచారణ చేపట్టాలని డీజీపీని ఆదేశించారు. కేసులో సమగ్ర విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో సిబ్బంది బిజీగా ఉన్నారని డీజీపీ సమాధానం చెప్పారు. కేసు వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు.బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు అంశంపై తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ స్పందించింది. సీపీ నుంచి కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి పూర్తి వివరాలు తెప్పించుకున్నారు. విచారణ కోసం ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేశారు. కాగా, తన కుమార్తెను బండి భగీరథ్ వేధిస్తున్నారంటూ 17 ఏళ్ల బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు సెక్షన్ 11 రెడ్‌విత్ 12 ఆఫ్ పోక్సో యాక్ట్, బీఎన్ఎస్ 74, 75 సెక్షన్ల క్రింద శుక్రవారం రాత్రి కేసు నమోదు చేశారు. మరోవైపు, బాలికతో పాటు ఆమె తల్లిదండ్రులు డబ్బుల కోసం తనను బెదిరిస్తున్నారని శుక్రవారమే భగీరథ్ కరీంనగర్ రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ముగ్గురిపై కేసు నమోదైంది.

## ఏపీకి అడిగినన్ని నిధులు ఇస్తున్నారు.. తెలంగాణకు ఏం ఇచ్చారు?

తెలంగాణపై కేంద్రం చూపుతున్న వివక్షపై స్పందించాలని రాష్ట్ర బీజేపీ నేతలకు మంత్రి నవాజ్ విసిరారు. గత 12 ఏళ్లలో కేంద్రం నుంచి తెలంగాణకు వచ్చిన నిధులపై సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద లేదా మరెక్కడైనా సరే బహిరంగ చర్చకు తాను సిద్ధమని ప్రకటించారు. ఏపీకి అడిగినన్ని నిధులు ఇస్తున్న కేంద్రం, తెలంగాణకు ఎన్ని నిధులు తెచ్చారో బీజేపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ తెలంగాణ పర్యటనపై స్పందిస్తూ, "రాష్ట్రానికి ఏం ప్రాజెక్టులు ఇస్తారో చెప్పకుండా, బంగారం కొనొద్దు అని సలహాలు ఇవ్వడానికి వచ్చారా?" అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు అనేకసార్లు కేంద్ర మంత్రులను కలిసి విన్నవించినా నిధుల విడుదలపై స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాముడిని తాము కూడా పూజిస్తామని, అయితే బీజేపీలాగా ఓట్ల కోసం దేవుడిని వాడుకోమని స్పష్టం చేశారు.

## తెలంగాణ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి నియామకం

తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి నియమితులయ్యారు. మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్, ఆరుగురు సభ్యులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. సభ్యులుగా కాసోజు శంకరమ్మ, చిట్యాల శ్వేత, శశికళ యాదవ రెడ్డి, సదాలక్ష్మి, రాధాబాయి, ఉజ్మా షకీరాలను నియమించారు. వీరి పదవీకాలం ఐదేళ్ల పాటు ఉంటుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ రాష్ట్రంలోని మహిళల హక్కులను పరిరక్షించడానికి, వారిపై జరుగుతున్న అన్యాయాలు, వేధింపులను అరికట్టడానికి ఏర్పాటు చేయబడిన చట్టబద్ధమైన సంస్థ. ఇది మహిళలకు న్యాయం చేకూర్చడం, సంక్షేమం మరియు సాధికారత కోసం పనిచేస్తుంది.

## మోదీ చేసిన 'ఎంఎంసీ' వ్యాఖ్యలపై వీహెచ్ ఫైర్

ప్రధాని నరేంద్ర మోదీ చేసిన 'ఎంఎంసీ' (ముస్లిం లీగ్ – మావోయిస్టు కాంగ్రెస్) వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో పెద్ద దుమారాన్నే రేపుతున్నాయి. నిన్న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయగా... నేడు ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు (వీహెచ్) ఘాటుగా స్పందించారు. ప్రధాని మోదీ కాంగ్రెస్ పార్టీని మావోయిస్టులతో ముడిపెట్టడాన్ని వీహెచ్ తీవ్రంగా ఖండించారు. హింస కారణంగానే దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ తమ ప్రాణాలను త్యాగం చేశారని ఆయన గుర్తు చేశారు. అలాంటి చరిత్ర కలిగిన పార్టీని మావోయిస్టులతో పోల్చడం ఆ మహనీయుల త్యాగాలను అవమానించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, స్వాతంత్ర్య పోరాటంలో ముస్లింల పాత్రను విస్మరించి, వారిని కించపరిచేలా మాట్లాడటం ప్రధాని పదవిలో ఉన్న వ్యక్తికి తగదని హితవు పలికారు. ప్రధాని వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని వీహెచ్ తెలిపారు. మోదీ వ్యాఖ్యలు కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీశాయని, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకవేళ పోలీసులు స్పందించకపోతే కోర్టును ఆశ్రయిస్తామని కూడా హెచ్చరించారు.

# విద్యా విధానాన్ని అధ్యయనం చేయడానికి ఫిన్‌లాండ్ పంపించాం

విదేశాల్లో అమల్లో ఉన్న విద్యావిధానాలను అధ్యయనం చేయడానికి 25 మంది టీచర్లను ఫిన్‌లాండ్‌కు పంపించామని, అవసరమైతే మరిన్ని దేశాలకు పంపించి ఉత్తమ విద్యావిధానాలను తెలంగాణలో అమలు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన విద్యావారోత్సవాల కార్యక్రమంలో మాట్లాడుతూ, విద్యావ్యవస్థకు సంబంధించి రూ.1,100 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు తీసుకురాగలమని, అందుకే విద్యాశాఖను తానే నిర్వహిస్తున్నానని అన్నారు. విద్యా వ్యవస్థలో తెలంగాణ దశాబ్దాలుగా వివక్షకు గురైందని అన్నారు. అందుకే 1969లో తెలంగాణ ఉద్యమం వచ్చిందని, నాటి నుంచి నాలుగున్నర దశాబ్దాలు పోరాడి తెలంగాణను సాధించుకున్నామని తెలిపారు. అందరికీ నాణ్యమైన విద్య అందించాలని అన్నారు. తమ ప్రభుత్వం రాగానే 11 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని, 60 రోజుల్లో పరీక్షలు నిర్వహించి నియామక పత్రాలు అందించినట్లు చెప్పారు. వివాదాలు లేకుండా 36 వేల మంది టీచర్లను బదిలీ చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలు ఫలితాల్లో ఎందుకు వెనుకబడి ఉన్నాయో ఆలోచించాలని అన్నారు. విద్యాశాఖకు 15 శాతం నిధులు పెంచుతామని హామీ ఇచ్చారు. తెలంగాణలో ఉత్తమ విద్యావిధానాలను అమలు చేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోషకాహారం పెట్టనున్నట్లు చెప్పారు. మధ్యాహ్న భోజనంతో పాటు బ్రేక్ ఫాస్ట్ పథకం అమలు చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఇప్పటికే కొన్ని పాఠశాలల్లో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టామని అన్నారు. విద్యారంగంలో ఎన్నో మార్పులు వచ్చాయని, కానీ మనం మాత్రం ఇంకా కాలం చెల్లిన సిలబస్‌నే కొనసాగిస్తున్నామని అన్నారు. టెన్త్ టు విధానం లేకపోవడం వల్ల డ్రాపవుట్లు పెరుగుతున్నాయని వెల్లడించారు. కుల వివక్షను నిర్మూలించేందుకు తాము ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టామని ముఖ్యమంత్రి తెలిపారు.

# మే 20 నుంచి టీఆర్ఎస్ జెండా పండుగలు

తమ పార్టీ భావజాలాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేందుకు నెల రోజుల పాటు వాడవాడలా జెండా పండుగలు నిర్వహించనున్నట్లు కవిత నేతృత్వంలోని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) ప్రకటించింది. ఈ మేరకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా మే 20 నుండి జూన్ 20 వరకు రాష్ట్ర రాజధాని, జిల్లా కేంద్రాలతో పాటు నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి వరకు పెద్ద ఎత్తున టీఆర్ఎస్ జెండా పండుగ నిర్వహిస్తామని తెలిపింది. పార్టీ ఆవిర్భావ సభలో తెలిపిన పార్టీ విధానాలను, పాంచజన్య సిద్ధాంతాలను ప్రజలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు వివరిస్తారని వెల్లడించింది. నేడు తెలంగాణ ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఎక్కడికక్కడ గళమెత్తవలసిందిగా పార్టీ నాయకులను కార్యకర్తలకు ఇప్పటికే సూచించినట్లు తెలిపింది. అందులో భాగంగా రాష్ట్రస్థాయి అంశాలతో పాటు స్థానిక సమస్యల పట్ల కూడా అక్కడి శ్రేణులు స్పందించడం, అవసరమైనచోట పోరాటానికి సిద్ధంగా ఉంటారని తెలిపింది. టీఆర్ఎస్ జెండా పండుగలో భాగంగా కార్యకర్తలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరువ కావాలని పిలుపునిచ్చింది. కలిసి వచ్చే వారిలో సమాజం పట్ల బాధ్యత, అంకితభావం కలిగిన చురుకైన కార్యకర్తలతో సమస్యలపై పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపింది. రాజకీయ చైతన్యం నిండిన ఒక బలమైన జన సమూహాన్ని ప్రజా ఉద్యమాల కోసం నిర్మిద్దామని పిలుపునిచ్చింది.

# బండి సంజయ్ కుమారుడిపై కేసు.. స్పందించిన తెలంగాణ బీజేపీ చీఫ్

కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ తనయుడు బండి భగీరథ్‌పై నమోదైన కేసుతో బీజేపీకి సంబంధం లేదని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందని ఆయన తెలిపారు. ఈ విషయం బండి సంజయ్ కుటుంబంలో జరిగిందని ఆయన తెలిపారు. బీజేపీ అంశం కాదని ఆయన స్పష్టం చేశారు. ఈ కేసులో బండి సంజయ్ కుటుంబ సభ్యుల ప్రమేయం ఉంటే విచారణ జరిపించాలని అన్నారు. మోదీ పర్యటనకు అసాధారణ స్పందన సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ బహిరంగసభకు అసాధారణ స్పందన వచ్చిందని రామచందర్ రావు అన్నారు. మోదీ పర్యటనతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలో స్పష్టమైన ప్రకంపనలు వచ్చాయని అన్నారు. ఈ సభ విజయవంతం కావడానికి నాయకులు, కార్యకర్తలు ఎంతో కృషి చేశారని అన్నారు. వైద్యులు, నర్సులు, న్యాయవాదులు, యువత, మహిళలు, వివిధ రంగాల నిపుణులు, హైదరాబాద్ నలుమూలల నుంచి బీజేపీ కార్యకర్తలతో కలిసి ఈ సభలో అపారమైన ఉత్సాహంతో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి తరలివచ్చిన అశేష జనసమూహం, అక్కడ వెల్లివిరిసిన ఉత్సాహం, మోదీ నాయకత్వంపై, అలాగే 'వికసిత తెలంగాణ – వికసిత భారతదేశం' అనే దార్శనికతపై ప్రజలలో పెరుగుతున్న అచంచలమైన విశ్వాసానికి సజీవ నిదర్శనంగా నిలిచిందని రామచందర్ రావు అన్నారు.

## నన్ను రాజకీయంగా ఎదుర్కోలేకే తప్పుడు ప్రచారం చేస్తున్నారు

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సభా వేదికపై తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తనపై కొందరు కుట్రలు పన్నుతున్నారని, రాజకీయంగా ఎదుర్కోలేకే తన కుటుంబంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు కావడం వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. వివరాల్లోకి వెళ్తే, బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌పై సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. 17 ఏళ్ల బాలికను వేధించారంటూ ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం జరిగిన బహిరంగ సభలో మాట్లాడిన బండి సంజయ్.. ఈ విషయంపై స్పందిస్తూ భావోద్వేగానికి గురయ్యారు. ప్రధాని మోదీ సభకు ముందు తన ప్రతిష్టను దెబ్బతీసేందుకే ఈ 'పొలిటికల్ హిట్ జాబ్' జరిగిందని అన్నారు. ఒక బీసీ నాయకుడిగా తాను ఎదగడాన్ని కొందరు జీర్ణించు కోలేకపోతున్నారని వ్యాఖ్యానించారు.

# మహబూబ్‌నగర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

మహబూబ్‌నగర్ జిల్లాలో గత రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మహబూబ్‌నగర్ బైపాస్ రోడ్డులోని పాలకొండ జంక్షన్ వద్ద ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే, ఆదివారం రాత్రి పాలకొండ కూడలి వద్ద యూ-టర్న్ తీసుకుంటున్న ఒక కారును అతివేగంగా వస్తున్న స్పోర్ట్స్ బైక్ బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు బైక్‌పై ఉన్న ఇద్దరు, కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కారులోని మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. బైక్ అతివేగమే ప్రమాదానికి ప్రాథమిక కారణమని భావిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. క్రేన్ సహాయంతో ప్రమాదానికి గురైన వాహనాలను తొలగించి, ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్లు, ఘటనా స్థలంలో లభించిన ఆధారాల సహాయంతో మృతుల పూర్తి వివరాలను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు.

# రేవంత్ రెడ్డిని తనతో కలవమని మోదీ వ్యాఖ్య..

మీరు అనుకున్నది సాధించాలంటే తనతో కలవాలని ప్రధాని నరేంద్రమోదీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అనడాన్ని కాంగ్రెస్ పార్టీ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తప్పుబట్టారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, దేశంలో ఇతర రాజకీయ పార్టీలు ఉండకూడదనే లక్ష్యంతో మోదీ పనిచేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవిష్యత్తు కోసం తమకు సహకరించాలని ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారని అన్నారు. కానీ ప్రధాని మాత్రం తనతో కలిస్తే మీరు అనుకున్నది సాధిస్తారని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అనడం సరికాదని అన్నారు. దేశంలో ప్రతిపక్షాలకు బలమైన నాయకులు ఉండవద్దని ఆయన కోరుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీతో ఉంటేనే అభివృద్ధి జరుగుతుందా అని దుయ్యబట్టారు. ఆయన అన్ని రాష్ట్రాలకు ప్రధానమంత్రి అని వ్యాఖ్యానించారు. ఫెడరల్ సిస్టంలో అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాలని అన్నారు. గత రెండున్నరేళ్లుగా సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ, కేంద్రమంత్రులను కలుస్తూ రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి అడుగుతున్నారని తెలిపారు. మోదీ గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు తమకు సహకరించాలని ఎలాగైతే మన్మోహన్ సింగ్‌ను కోరారో, ఇప్పుడు రేవంత్ రెడ్డి అలాగే కోరారని తెలిపారు. మన్మోహన్ హయాంలో ఇచ్చినట్లు ఇస్తే ఇప్పుడు వచ్చే దాంట్లో సగం కూడా రావని ప్రధాని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే ఎన్నో జాతీయ సంస్థలు ఏర్పడ్డాయని చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. పశ్చిమ బెంగాల్‌లా తెలంగాణను కైవసం చేసుకుందామని మోదీ భావిస్తున్నారని ప్రభుత్వ విప్ బీర్ల యాదయ్య మండిపడ్డారు. ఆ రాష్ట్రంలో బీజేపీ ఎలా గెలిచిందో దేశమంతా చూసిందని అన్నారు. తెలంగాణలో బీజేపీ పప్పులు ఉడకవని, మళ్లీ గెలిచేది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. రేవంత్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి వచ్చినా కాంగ్రెస్ పార్టీకి పోటీ కాదని అన్నారు.

# సంపాదకీయం

## పెద్ద నేతల సరెండరే దెబ్బతీసింది!



మావోయిస్టుల ఉద్యమం చాలాకాలంగా పెద్ద సమస్యగా మారి కొన్ని రాష్ట్రాలకూ, కేంద్రానికీ శాంతిభద్రతల పరిరక్షణలో తలనొప్పులు తెచ్చి పెట్టింది. ఈ ఏడాది మొదట్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, నక్సల్ ఉద్యమం చివరి దశలో వుంది అని, తర్వాత మార్చి నెలలో దేశం నక్సల్ సమస్య నుంచి విముక్తి పొందిందని చెప్పటం భారీ ఊరటను కలిగించింది! కమ్యూనిస్టు ఉద్యమాన్ని ఒక చిన్న సంఘటన అనుకోని మలుపుతిప్పింది! లాపా కిషన్, రాటియా కిషన్, సంగు కిషన్ అనే ముగ్గురు రైతుకూలీలు కొంతమంది సహకారంతో 'జోతేదార్'కు ఏమీ ఇవ్వకుండా 300 ధాన్యం బస్తాలను ఆయుధాలతో, ఎర్ర జెండాలతో అందరూ చూస్తుండగానే తీసుకొనిపోవటం నక్సల్‌బరీ ఉద్యమానికి దారితీసింది. ఉద్యమ నాయకుడు కానూ సన్యాల్ 'అది భూమి కోసం కాదు రాజ్యాధికారం కోసం చేసిన ఆయుధ పోరాటం' అనటంతో ఉద్యమానికి ఒక మార్గం, ధ్యేయం ఏర్పడ్డాయి! నక్సల్‌బరీ భౌగోళికంగా చాలా కీలక ప్రాంతంలో ఉంది. అటు నేపాల్, ఇటు బంగ్లాదేశ్, భారతదేశం... మూడు కూడళ్ళ మధ్య ఉండటం చేత ఉద్యమానికి ఆయువుపట్టు దొరికింది! చైనా కూడా ఈ ప్రాంతానికి ఎక్కువ దూరంలో లేకపోవటం చేత విప్లవోద్యమానికి రాజకీయాలతో ముడిపెడుతూ నిర్మించటానికి నక్సల్‌బరీ అనువుగా మారింది! 1946--1951 దాకా తెలంగాణలో జరిగిన కమ్యూనిస్టు ఉద్యమం విస్తృతంగా, బలంగా... భూమి కోసం, భుక్తి కోసం జరిగినా నక్సల్‌బరీ ఉద్యమం దేశం అంతటా విపరీతమైన ప్రాచుర్యాన్ని పొందటమే కాకుండా కమ్యూనిస్టు ఉద్యమాలపై అమిత ప్రభావాన్ని చూపింది! తెలంగాణలో కమ్యూనిస్టు ఉద్యమం సుమారు 3,000 గ్రామాల్లో ఆధిపత్యాన్ని సాధించింది! మరిన్ని గ్రామాల్లో కొద్దో గొప్పో ప్రభావాన్ని చూపింది! 4,000 మంది ఆ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయారని ఒక అంచనా! తెలంగాణ సాయుధ పోరాటంతో పోలిస్తే నక్సల్‌బరీ పోరాటం చిన్నదే! ఆ ప్రాంతంలో తిరుగుబాటు కేవలం 52 రోజులు మాత్రమే జరిగింది! అయినా దేశం మొత్తం మీద చూపిన ప్రభావం అంచనాకు మించిపోయింది! అయితే నక్సల్‌బరీ ఉద్యమానికి ముందే శ్రీకాకుళం ఉద్యమం మొదలైంది! అయినా నక్సల్ ఉద్యమానికి వచ్చిన ఊపు కానీ, ప్రాముఖ్యత కానీ శ్రీకాకుళం గిరిజన తిరుగుబాటు ఉద్యమం సాధించలేకపోయింది! ఉద్యమ నేపథ్యం లేకపోయినా, కమ్యూనిస్టుల ప్రభావం పెద్దగా లేకపోయినా, శ్రీకాకుళం జిల్లాలో ఉద్యమం బలపడటానికి వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసం, పంచాది కృష్ణమూర్తి, తేజేశ్వరావు, సుబ్బారావు పాణిగ్రాహి లాంటి నాయకులు కారణభూతులయ్యారు. గిరిజనుల్లో పెరిగిన అసంతృప్తి, పర్వతశ్రేణులతో అనువుగా వున్న ప్రాంతం, భూస్వాముల దుష్కృత్యాలు ఉద్యమానికి వేదికగా మారాయి! వెంపటాపు సత్యం గిరిజనులను కూడగట్టిన తీరు నక్సలిజానికి ప్రాణం పోసింది! ఉద్యమం ఆ తర్వాత కాలంలో బలహీనపడింది కానీ అంతం కాలేదు. ప్రభుత్వాలకు ప్రతిసారీ సవాలు విసురుతుండటమే మావోయిస్టుల సమస్య ప్రత్యేకత! కేంద్ర హోంమంత్రి మావోయిస్టుల ప్రకటనతో ప్రస్తుతం ఉద్యమం చివరి దశలో వుందేమో అన్న అనుమానం నక్సల్స్‌ను అభిమానించే వారికి కూడా కలిగింది! నిజానికి లెఫ్ట్‌వింగ్ ప్రభావం వున్న జిల్లాలు దేశంలో 2014కి 126 వుంటే, అవి 2026కి కేవలం ఏడు జిల్లాలకే పరిమితమయ్యాయి. మావోయిస్టుల హింసాకాండ 2025 నాటికి 88శాతం పడిపోయింది. మరణాలు 2025లో కేవలం 100 మాత్రమే సంభవించాయి! ఈ ప్రభుత్వ విజయాలకు కారణాలు, వ్యూహం పటిష్ఠంగా ఉండటం, క్షేత్ర స్థాయిలో అణిచివేత చేపట్టటం, కోబ్రా, గ్రేహౌండ్స్, ఇతర ఆయుధాలతో కూడిన స్పెషల్ ఫోర్సెస్, మావోయిస్టుల ఎత్తుగడలను ధ్వంసం చేయగలిగాయి. మావోల ఆర్థిక కేంద్రాలను పసిగట్టి పెద్ద ఎత్తున కేంద్రంతో బాటు ఎన్ఐఏ వాటిని వశపర్చుకోవటంతో మావోలు మరింత బలహీనపడ్డారు. బలగాల విషయంలో దేశమంతా 'యూనిఫైడ్ కమాండ్ కంట్రోల్' అమలుచేయటం వల్ల ఫలితాలు బాగా వచ్చాయి. స్లీపింగ్ సెల్స్, గెరిల్లా దళాలను, గుట్టు తెలియకుండా పనిచేసేవారిని, ఇంటలిజెన్స్ యంత్రాంగం బట్టబయలు చేయటంతో మావోలు నీరు వదిలిన చేపల్లా మారారు. నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాల సరిహద్దులను బలోపేతం చేయటమే కాకుండా, మావోయిజం వదిలేసి జనజీవన స్రవంతిలో కలిసే వారికి సేఫ్ జోన్‌లు ఏర్పరచటంతో మావోయిస్టు ఉద్యమం కకావికలయింది! లెక్కకు మించిన మావోయిస్టులు దేశం అంతటా, ముఖ్యంగా ప్రభావిత ప్రాంతాలలో సరెండర్ అయ్యారు. పెద్దపెద్ద నాయకులు అడవులు వదిలి బయటకు వచ్చి "మేము సరెండర్ అవుతున్నాం" అని చెప్పటం కూడా ఉద్యమ నైతిక స్ఫూర్తిని దెబ్బతీసింది! కేంద్ర ప్రభుత్వం మేము ఉద్యమాన్ని తుడిచేశాం అని చెప్పినప్పుడు వాస్తవ పరిస్థితులు అందుకు అనుగుణంగానే ఉన్నాయి! అందుకే మావోయిస్టుల ఉద్యమం దేశంలో పూర్తిగా అదుపులోకి వచ్చింది!

# ఏ ఆకాంక్షలకీ రికార్డ్‌స్థాయి పోలింగ్‌లు








భారత ప్రజాస్వామ్యం అంత సంక్లిష్టమైంది మరొకటి లేదు. అలాగే దాని విశిష్టతలకూ కొదవలేదు. అక్షరాస్యత, రాజకీయ చైతన్యం అంతంతమాత్రంగా ఉన్న భారత్ లాంటి దేశంలో ప్రజాస్వామ్యం విజయవంతం కాదని 1950ల్లో ఎన్నో వ్యాఖ్యానాలు వచ్చాయి. ప్రజ లందరికీ ఒకేసారి సమానహక్కులను కల్పించటం దుస్సాహసమనే విమర్శలూ వెలువడ్డాయి. అప్పట్లో చాలా సహేతుకం అన్పించిన ఆ వ్యాఖ్యా నాలూ, విమర్శలూ కాలపరీక్షకు నిల వలేకపోయాయి. అక్షరాస్యత అంతంత మాత్రమే అయినా ప్రజలు ఓట్లు వేయటానికి ఉత్సాహం చూపారు. మొదటి సార్వత్రిక ఎన్నికల్లో 46శాతం మంది ప్రజలు ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఆనాటికి దేశంలో అక్షరాస్యత 15శాతానికి కాస్త అటూ ఇటూగానే ఉంది. స్వాతంత్ర్య ఉద్యమానికి సారథ్యం వహించిన చరిత్రతో కాంగ్రెస్ కీర్తి ఘనంగా వెలిగిపోతున్న నేపథ్యంలో కూడా ప్రజలు ఆనాడు రాజకీయ పరిణతిని ప్రదర్శించారు. 489 స్థానాలకు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్‌ను 364 చోట్లే గెలిపించారు. మిగతా స్థానాల్లో ప్రతిపక్ష పార్టీలకూ, స్వతంత్ర అభ్యర్థులకూ పట్టంకట్టారు. కాంగ్రెస్ పార్టీకి పడిన ఓట్లు 45 శాతం దాటలేదు. తొలి ఎన్నికల్లో 46శాతం మంది పాల్గొనటం కూడా అప్పట్లో ఒక రికార్డు. అమెరికా పౌరులు కూడా అంతటి రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించలేదు. 1948 నాటికే దాదాపు వందశాతం అక్షరాస్యతను అమెరికా సాధించింది. అయినా ఆ ఏడాది అక్కడ జరిగిన ఎన్నికల్లో 52శాతం మంది మాత్రమే ఓటింగ్‌లో పాల్గొన్నారు. నిజానికి ఆనాటికి అక్కడ అన్నివర్గాల వారికీ ఓటువేసే హక్కుల్లేవు. రకరకాల కారణాలతో పలు రాష్ట్రాల్లో నల్ల జాతీయులకూ, స్థానిక ఆది మవాసులకూ, మహిళలకూ ఓటు హక్కును నిరాకరించారు. ఆ పరిమితులు ఉన్నా అక్కడి అక్షరాస్యతతో పోల్చితే ఓటింగ్ శాతం తక్కువేనని చెప్పాలి. ఏ రూపంలోనూ, ఏ వర్గానికీ ఓటుహక్కుని నిరాకరించని దేశంగా భారత్ 1950 నాటికి ప్రపంచంలోనే విశిష్టస్థానాన్ని సంపాదించింది. వాగ్దానాలు చేసినట్లుగా జీవితాల్లో ప్రగాఢమార్పులను తీసుకురాలేని రాజకీయాలు ఉన్నచోట ప్రజల్లో కొంత నిరాసక్తత వ్యక్తంకావటం సహజం. కానీ ఆ నిరాసక్తతను కూడా ప్రదర్శించకుండా ప్రజలు ప్రతి ఎన్నికల్లో అధికంగా ఓటింగులో పాల్గొనటం మన దేశంలోనే బాగా జరుగుతోంది. ఇటీవల ముగిసిన అయిదు రాష్ట్రాల ఎన్నికల్లో నమోదైన పోలింగ్ శాతాలే అందుకు నిదర్శనం. సగటు పోలింగ్ 89.85 శాతం నమోదైంది. 2007 2026 మధ్య రాష్ట్రాల అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో ఓటింగ్ సరళిని పరిశీలిస్తే పోలింగ్ గణనీయంగా పెరిగిన పరిస్థితే కనపడుతుంది. మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్ లాంటి చిన్న రాష్ట్రాల్లో మాత్రమే స్వల్ప తగ్గుదల కనపడింది. పెద్ద రాష్ట్రాల్లో పంజాబ్ మినహా ఎక్కడా ఈ పరిస్థితి లేదు. 2007లో జరిగిన పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో 76.04 శాతంగా నమోదైన పోలింగ్ 2022 నాటికి 72.15 శాతానికి తగ్గిపోయింది. పోలింగ్ శాతాలనూ ఎన్నికల్లో పార్టీలు ప్రకటిస్తున్న వాగ్దానాలనూ చూస్తే ఒకటి స్పష్టంగా అర్థమవుతుంది. ప్రజల కోరికలూ ఆకాంక్షలూ పెరుగుతున్నాయి. వాటికి అనుగుణంగా పార్టీల వాగ్దానాలు, నగదు బదిలీల హామీలు అధికమవుతున్నాయి. కులం, మతం అనేవి టిక్కెట్ల పంపిణీలో, ఓటర్లను సమీకరించటంలో ఇంకా గట్టి పాత్రను పోషిస్తున్నా అవే ఎన్నికల ఫలితాలను నిర్ణయించే ప్రబలశక్తులుగా లేవు. నగదు బదిలీలు, సబ్సిడీలు, ఇళ్ల నిర్మాణాలు, స్థలాల కేటాయింపు లాంటివి ఓటర్లకు ప్రధానంగా మారాయి. వాటిని అధికంగా వాగ్దానం చేసే పార్టీల వైపు మొగ్గటం ఒక ప్రధాన ధోరణిగా 1990ల తర్వాత బాగా ఎక్కువగా కనిపిస్తోంది. సినిమా గ్లామర్ లాంటివి జనంలోకి చొచ్చుకువెళ్లటానికి తోడ్పడుతున్నా, ప్రజలు కోరుకునే ఉచితాలనూ సంక్షేమపథకాలనూ పెద్దఎత్తున అమలు చేస్తామని హామీలు ఇవ్వకుండా ఎన్నికల్లో గెలిచే పరిస్థితి లేదు. తమిళనాడు ఎన్నికల్లో 108 స్థానాలు గెలుచుకున్న సినీ నటుడు విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ కూడా పెద్దఎత్తున ఆ తరహా హామీలను ఇవ్వాల్సి వచ్చింది. వాటిని నిజాయితీగా అమలు జరిపితే ఏడాదికే అక్కడ రూ.90వేల కోట్లు అదనంగా ఖర్చుపెట్టాలి. జనాకర్షక పథకాలతో ఖజానాలు ఖాళీ అవుతున్నాయనీ అప్పుల ఊబిలోకి ప్రభుత్వాలను నెట్టివేస్తున్నాయనీ ఆర్థికవేత్తలూ వ్యాఖ్యాతలూ ఎన్ని హెచ్చరికలు చేస్తున్నా పార్టీలు వాటిని పట్టించుకునే స్థితిలో లేవు. అంతకంటే ముఖ్యంగా వాటిని తగ్గిస్తే ఉపేక్షించటానికి ప్రజలు సిద్ధంగా లేరు. తాత్కాలిక ఉచితాలతో వారెందుకు సరిపెట్టుకుంటున్నారు? దీర్ఘకాలిక ప్రయోజనాలను కలిగించే పథకాలకు ఎందుకు ఆకర్షితులు కావటం లేదు అని ప్రశ్నించుకుంటే మన ఆర్థిక వ్యవస్థ నడుస్తున్న తీరునూ ప్రభుత్వాలు దాన్ని ప్రభావితం చేస్తున్న వైనాన్నీ లోతుగా పరిశీలి స్తే వీటికి కొంతైనా జవాబు దొరుకుతుంది. 1990ల తర్వాత ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగ సంస్థల పాత్ర గణనీయంగా తగ్గిపోయింది. ప్రైవేటురంగంలో వ్యాపారాలనూ పరిశ్రమలనూ ఆరంభించటానికి ప్రభుత్వ అనుమతులు రావటం చాలా సులభమైంది. వాటికి చౌకగా భూములను కేటాయించటం, రాయితీ ధరలకు కరెంటు సరఫరా చేయటం, పన్నుల్లో మినహాయింపులు ఇవ్వటం, రుణాల వెసులుబాటును బాగా పెంచటం పెద్ద ఎత్తున మొదలయ్యాయి. ఇదే తరహా ప్రోత్సాహకాలను విదేశీపెట్టుబడిదారులకు కూడా కల్పించటం ఆరంభించారు. వీటన్నిటి ఫలితంగా ఆర్థికవృద్ధిరేటు బాగా పుంజుకుంది. 1990లకు ముందు ప్రభుత్వపరమైన అనేక కట్టడులతో, నియంత్రణలతో ఆర్థిక వ్యవస్థ ఆశించినంత వేగంగా కదలలేకపోయింది. ఉత్పత్తుల్లో వైవిధ్యం లేకుండా పోయింది. అందుబాటులో ఉన్న వస్తువులూ పరిమితంగా ఉండేవి. కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను ప్రవేశపెట్టటం చాలా ఆలస్యమూ అయ్యేది. ప్రపంచమార్కెట్‌లో లభ్యమయ్యే వస్తువుల్లో చాలా వరకూ దేశంలో దొరికేవి కావు. ఆర్థిక సంస్కరణలతో ఈ పరిస్థితి మొత్తం మారిపోయింది. ప్రపంచ మార్కెట్‌లో లభ్యమయ్యే విని యోగవస్తువులన్నీ ఇప్పుడు భారతదేశంలో అందుబాటులో ఉన్నాయి. వీటిని కొనుగోలుచేసే మధ్యతరగతి సంఖ్యా బాగా పెరిగింది. ఈ మార్పులన్నిటినీ అయిదు పదుల వయస్సు దాటిన వాళ్లందరూ ప్రత్యక్షంగా చూశారు. 1997 తర్వాత పుట్టిన జెన్--జీ తరానికి అంతకుముందున్న ఆర్థిక జీవితం గురించి పెద్దగా తెలియదు. ప్రతి విషయాన్ని స్మార్ట్‌ఫోన్ల ద్వారానే తెలుసుకునే వారికి సామాజిక మార్పులను గ్రహించే అవకాశం ఉండటం లేదు. విరామం లేకుండా వచ్చిపడే తాజా సమాచార భారాన్ని మోయటానికే సతమతమయ్యే తరానికి గతంలోకి తొంగిచూడటం కష్టమైన పనైపోయింది. సామాజిక మార్పులను క్రమపద్ధతిలో అర్థం చేసుకోవటం ఒకపట్టాన సాధ్యం కావటం లేదు. అవగాహనలో పరిమితులు ఎన్ని ఉన్నా ఆర్థిక వ్యవస్థలో వచ్చిన మార్పులు కొత్త వస్తువులను, కొత్త సేవలను పొందాలన్న తహతహలను జెన్--జీ తరంలో విపరీతంగా పెంచాయి. ఈ తహతహ నగర, పట్టణ ప్రాంతాలకే పరిమితం కాలేదు. గ్రామాలను చుట్టుముట్టేస్తోంది. హుందాగా, సౌకర్యంగా జీవితాన్ని గడపటానికి అత్యవసరమైనవన్నీ అందులో ఉన్నాయి. ఒకప్పుడు పైవర్గాలే మొబైల్ ఎక్కువగా వాడేవారు. ఇప్పుడది అందరికీ అవసరమైన పరికరం అయిపోయింది. అది లేకపోతే అనేక సేవలూ, వస్తుపంపిణీలూ స్తంభించిపోయే పరిస్థితి వచ్చింది. అట్టడుగు వర్గాలకు కూడా స్మార్ట్‌ఫోన్ లేకపోతే ఉపాధి ముందుకు వెళ్లే పరిస్థితి లేదు. ప్రైవేటు స్కూళ్లల్లో చదివి మంచి ఉద్యోగం సంపాదించాలన్న ఆకాంక్ష.. చిన్న వ్యాపారంలోనైనా కుదురుకుని పైకి ఎదగాలన్న కోరిక.. సొంత వాహనాన్ని పొందాలన్న తపన.. అట్టడుగు జెన్--జీ తరంలో కూడా బలంగా పాదుకున్నాయి. ఇలాంటి తపనలను తీర్చేందుకు తగిన ఆదాయాన్నీ ఉపాధినీ సమకూర్చేలా ప్రభుత్వ విధానాలు సమగ్రంగా ఉంటే ఎన్నికలప్పుడు విపరీత ఉచిత వాగ్దానాలను ఇవ్వాల్సిన పరిస్థితి తలెత్తేది కాదు. ఆర్థిక వ్యవస్థలో సంపద పెరుగుదల లేకపోవటం ఇక్కడ ప్రధాన సమస్యకాదు. ఆ పెరుగుదలలో సముచిత భాగం కిందివర్గాలకు చేరుకోకపోవటమే అసలు సమస్య. జాతీయాదాయంలో 58శాతం 10శాతం ప్రజల చేతుల్లోకి వెళుతోంది. దిగువనున్న 50శాతం ప్రజలకు దక్కేది 15శాతానికి మించటం లేదు. అలాగే దేశసంపదలో ఒక్కశాతం ప్రజల చేతుల్లో ఉన్నది చాలా ఎక్కువ. 40శాతం సంపద ఆ ఒక్కశాతం చేతుల్లో పోగుపడింది. గతంతో పోల్చితే 40శాతంగా ఉన్న మధ్యతరగతి ప్రజల జీవితాలు కొన్ని విషయాల్లో చాలా మెరుగుపడ్డాయి. దాన్ని కాదనలేం. కానీ పెరిగే జాతీయాదాయంలో వాళ్లు పొందే వాటా తగ్గిపోతోంది. 1980ల నాటికి జాతీయాదాయంలో వాళ్ల వాటా 44శాతం దాకా ఉంటే ఇప్పుడది 30 శాతానికి పడిపోయింది. సంపద వాటాలోనూ ఇదే పరిస్థితి ఉంది. మొత్తం దేశజనాభాను ఎగువ తరగతి (10శాతం), మధ్య తరగతి (40శాతం), అట్టడుగు తరగతి (50శాతం)గా విభజించి ఆదాయ, సంపదల్లో ఆ తరగతులకు ఎంతెంత దక్కుతోందో చెప్పటానికి వరల్డ్ 'ఇనీక్వాలిటీ లాబ్' పెద్ద కసరత్తే చేసింది. ఆ కసరత్తుతో ఒక విషయం స్పష్టంగా తెలుస్తోంది. పెరిగే ఆదాయంలో, సంపదలో అట్టడుగు, మధ్యతరగతి ప్రజల వాటా తగ్గిపోవటాన్ని అరికట్టలేని స్థితికి దేశ రాజకీయ నాయకత్వం చేరుకుంది. మరోవైపు కోరికలు, ఆకాంక్షలు ఈ వర్గాల్లో సముచిత రీతిలో పెరుగుతున్నాయి. ఉచితాలు, సబ్సిడీలు, నగదు పంపిణీలపై ఆశగా ఎదురు చూడటానికి ఇదే ప్రధాన కారణం. ప్రజాస్వామ్యంలో ఈ రెండు వర్గాలను ఉపేక్షించి రాజకీయాలు చేయటం సాధ్యంకాదు. పార్టీలు వివిధ తాయిలాలతో ఈ వర్గాలను తాత్కాలికంగా సంతృప్తిపరచటానికి ప్రయ త్నిస్తున్నాయి. దీన్ని కూడా చెప్పినట్లుగా చేయలేని పరిస్థితికి క్రమేపీ ప్రభుత్వాలు చేరు కుంటున్నాయి. ఈ వైఫల్యం ఎటువంటి విపరిణామాలకు దారితీస్తుందో ఇప్పుడే కచ్చితంగా ఊహించలేం. హామీలను తీర్చలేని ప్రభుత్వాలను దించటానికీ, ఎక్కువ హామీలను ఇచ్చే పార్టీలకు పట్టం కట్టటానికీ ప్రజలు చాలా ప్రాధాన్యం ఇస్తున్నారు. పోలింగ్ శాతమూ అందుకే పెరుగుతోంది. మరోవైపు ఎమ్మెల్యేలూ ఎంపీలుగా ఎన్నికవుతున్న వారిలో ఎగువతరగతికి చెందిన వారే ఎక్కువగా ఉంటున్నారు. అసమానతలను సహేతుకస్థాయికి తగ్గించలేకపోవటానికి ఇదీ ఒక ప్రతిబంధకంగా మారింది. వర్గ ప్రయోజనాలను అధిగమించి వ్యవహరించటం అంత సులభం కాదు. ప్రకటించినట్లుగా ఉచితాలనూ నగదు పంపిణీ వాగ్దానాలనూ అమలుచేయాలంటే ఎగువతరగతి ఆదాయాలూ సంపదల్లో ఏదో విధంగా కోతలు పడాలి. అది చేయలేకపోవటం వల్లే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగినంతగా ఆదాయాలు సమకూరటం లేదు. అప్పుల భారంతో పరిస్థితిని నెట్టుకురావటమూ వాటికి కష్టంగా మారింది. మతం పేరుతో, అక్రమవలసల పేరుతో, కులాల పేరుతో ప్రజల్లో ఉద్వేగాలను కలిగించి ఎన్నికల్లో పార్టీలు గట్టెక్కొచ్చు. విన్యాసాలెన్ని చేసినా వారి ఆర్థిక ఆకాంక్షలపై ఎల్లకాలమూ శీతకన్ను వేయలేరు. అరకొర తాత్కాలిక తాయిలాలతో ఎల్లకాలమూ బుజ్జగించలేరు. ఆశించిన విధంగా అవి సాకారం కానప్పుడు జెన్--జీ తరం కొత్త దారుల్లో ఆందోళనకు ఉపక్రమించే పరిస్థితినీ నివారించలేరు. నిన్నటి రికార్డ్‌స్థాయి పోలింగ్‌లకే అది పరిమితం కాదు. రేపు రికార్డ్‌స్థాయి పరివర్తనలకూ అది దారితీస్తుంది. దేశంలో కొన్ని రాజకీయపక్షాలు గణనీయంగా బలహీనపడొచ్చు. ప్రజల ఆర్థిక ఆకాంక్షలు మాత్రం బలహీనపడవు! కొత్త రాజకీయాలకు ఊపిరులు ఊది ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేవీ అవే!

హంస కలం వార్త
HAMSA KALAM VARTA
మంగళవారం 12 మే 2026

# కేంద్రం బండి సంజయ్ ని మంత్రి వర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలి..జీవన్ సింగ్

( హంసకలం వార్త )

బండి సంజయ్ కుమారుడు బండి భగీరథపై నమోదైన పోక్సో కేసులో నిందితుడిగా ఉన్నందున కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను కేంద్రం చొరవ తీసుకోని మంత్రి వర్గం నుంచి బండి సంజయ్‌ను బర్తరఫ్ చెయ్యాలని బీ.ఆర్.ఎస్ పార్టీ కార్వాన్ నియోజక వర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ డిమాండ్ చేశారు.ఈ సందర్బంగా కార్వాన్ డివిజన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జీవన్ సింగ్ మాట్లాడుతూ ఈ ఘటనపై నైతిక బాధ్యత వహిస్తూ బండి సంజయ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని,లేనిపక్షంలో కేంద్ర మంత్రివర్గం నుండి ఆయన్ను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.పదమూడు గంటల పాటు మైనర్ బాలిక తనకు జరిగిన అన్యాయంపై ఎఫ్ఐఆర్ నమోదుకు పోలీస్ స్టేషన్‌లో ఎదురు చూసిందంటే రాష్టంలో పోలీసులు సామాన్యుల పట్ల ఎలాంటి వివక్ష ప్రదర్శిస్తున్నారో పాలక పక్షాలకు కొమ్ము కాస్తున్నారో అర్థం చేసుకోవచ్చని అన్నారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ కొనసాగితే ఆమైనర్ బాలికకు న్యాయం జరిగే అవకాశం లేదని,బాధితురాలికి తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలన్ని డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర హోం మంత్రులు కలిసి కేసును తొక్కిపెట్టే ప్రయత్నాలు చేయడం 2కోట్ల మంది తెలంగాణ మహిళలను అవమానపరచడమేనని ఆరోపించారు. మహిళా మంత్రులు రాష్ట్రంలో ఓ మహిళపై అత్యాచారం జరిగితే స్పందించారా




అంటూ నిలదీశారు .బండి కొడుకును రక్షించాలని, ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినా బాధిత మహిళకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాడుతూనే ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు అనిత,కార్వాన్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ముత్యాల భాస్కర్,కార్వాన్ డివిజన్ అధ్యక్షులు పోట్లూరి రఘు,ప్రధాన కార్యదర్శి దుర్గరాజ్,కార్వాన్ డివిజన్ కార్యనిర్వాహక కార్యదర్శి కనకరాజు,సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మాది..అభివృద్ధి చేసే బాధ్యత మాది







-ఉప్పల్,కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ.37.10 కోట్ల నిధులు మంజూరు..

-ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి

-ఉప్పల్ క్రాస్ రోడ్డులో సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం..

( హంసకలం వార్త )

రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం నడుస్తుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వంలో ఉప్పల్ నియోజకవర్గానికి రూ.కోట్లాది నిధులను తెస్తూ అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్,కుషాయిగూడ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలు అప్‌గ్రేడేషన్ కోసం రూ. 37.10 కోట్ల నిధులను మంజూరు చేయించినట్టుగా చెప్పారు.సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతోనే ఇది సాధ్యం అయిందన్నారు. దీంతోనే కృతజ్ఞతగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసినట్టుగా చెప్పారు.ఉప్పల్ లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి కాంగ్రెస్ నాయకులు సోమవారం పాలాభిషేకం చేపట్టారు.రెండు ప్రాంతాలలో జరిగిన పాలాభిషేక కార్యక్రమానికి పరమేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఎంత ప్రచారం చేసుకున్నా,ఎన్ని రకాల మాయమాటలు చెప్పిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్‌రెడ్డినే నమ్ముతారని ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కావాలన్నా, స్థానిక సమస్యల పరిష్కారం కావాలన్నా నేరు నన్ను లేదా మా కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులను కలిసి పరిష్కరించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,కంది ఆగిరెడ్డి,తాఫిక్, ఉప్పల్, రామంతాపూర్, చిలకనగర్, హబ్సిగూడ, నాచారం డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్, రఫీక్, విజయ్,రాజేష్ ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోపనపల్లి సుధాకర్ రెడ్డి, చెన్ రెడ్డి రఘుపతిరెడ్డి,బజారు జగన్నాథ్ గౌడ్, కొంపల్లి బాలరాజ్ ముదిరాజ్, ఈగ ఆంజ నేయులు, శ్రవణ్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు ఆకారపు అరుణ్,బ్లాక్ సెల్ అధ్యక్షులు కాంగ్రెస్ లింగంపల్లి రామకృష్ణ, బ్లాక్ అధ్యక్షురాలు అమరేశ్వరి,ప్రకాష్ రెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలి

-పోక్సో కేసులో నిందితుడైన కేంద్ర మంత్రి కొడుకుపై కఠిన చర్యలు తీసుకుని,ఆ బాలికకు న్యాయం జరిగేలా చూడాలి..

-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

( హంసకలం వార్త )

బండి సంజయ్ కుమారుడు భగీరత్ పై కేసు నమోదు చేసిన పోలీసులు,ఇంకా ఎందుకు అరెస్ట్ చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రశ్నించారు.చిలుకానగర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్,రాష్ట్ర హోమ్ శాఖను దగ్గర పెట్టుకున్న రేవంత్ రెడ్డి కుమ్మక్కై కేసును నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.మైనర్ బాలికకు న్యాయం చేయకుండా,బండి సంజయ్ కుమారుడిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని,రాష్ట్రంలో పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు.జరిగిన ఘటనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ పదవికి రాజీనామా చేయాలని,రేవంత్ ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం



చేయాలని,లేని యెడల బాధితుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతుందని స్పష్టం చేశారు.బిజెపి పార్టీకి చిత్తశుద్ధి ఉంటే వెంటనే బండి సంజయ్ ని కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఫోక్స కేసులో నిందితుడైన బండి సంజయ్ కుమారుడి పై చట్టపరమైన చర్యలు వెంటనే తీసుకొని బాలికకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బన్నాల గీత,రాష్ట్ర టిఆర్ఎస్ నాయకురాలు రజితరెడ్డి,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అభయాంజనేయస్వామి జన్మదిన మహోత్సవ వేడుకలు

-ముఖ్యఅతిథులుగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

( హంసకలం వార్త )

చిలకేశ్వరగుట్టపై వెలసిన అభయాంజనేయస్వామి ఆలయంలో అభయాంజనేయస్వామి జన్మదిన మహోత్సవాలు భక్తి శ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఆలయ ధర్మకర్త గుడి స్వర్ణ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు,అలంకరణలు నిర్వహించగా ఆలయం విద్యుద్దీపాలతో ప్రకాశవంతంగా అలరించింది.భజనలు,మంగళవాయిద్యాలు,వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచాయి. ఈ మహోత్సవాలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జి రాగిడి



లక్ష్మారెడ్డి,లు ముఖ్యఅతిథులుగా హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.చిలుకానగర్ ప్రాంత ప్రజలు,



కాలనీవాసులు,మహిళలు,యువత,నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు అలాగే అభయాంజనేయ సేవాసమితి సభ్యులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రసాద వితరణ,అన్నదానం కార్యక్రమాలు భక్తుల సేవలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి"జై శ్రీరామ్...జై హనుమాన్..నినాదాలతో ఆలయ పరిసరాలు మారుమోగి భక్తి పారవశ్యంతో నిండిపోయాయి.

# వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండ జాగ్రత్తలు తీసుకోవాలి

-రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి




( హంసకలం వార్త )

రానున్న వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు,సమస్యలు తలెత్తకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ, హైడ్రా,ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో ఆయన వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు..తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.రాబోయే వర్షాకాలంలో రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని రాజేంద్రనగర్, అత్తాపూర్, చాంద్రాయణగుట్ట, జంగం మెట్,ఫలక్‌నుమా,బహుదూర్ పుర సర్కిళ్లలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అదికారులకు సూచించారు. ఈ సందర్భంగా హైడ్రా గుర్తించిన వర్షాకాలంలో నీరు నిలచి ఉండే 30 పాయింట్లను ప్రస్తావిస్తూ,వర్షాకాలంలో నీరు నిలువ ఉండే ప్రాంతాలలో ఇప్పటినుంచే జాగ్రత్తలు తీసుకొని నీరు నిలవకుండా ఉండడానికి కావలసిన పనులు చేయాలన్నారు.అందుకోసం హైడ్రా,జీహెచ్ఎంసీ, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిల్ లలో నీరు నిలిచే ప్రాంతాలు 15 ఉన్నాయని,మిగతా సర్కిళ్లలో 15పాయింట్లు ఉన్నాయని తెలిపారు. వర్షాకాల నేపథ్యంలో భారీ వర్షాలు,వరదల వలన లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో హైడ్రా రాజేంద్రనగర్ జోనల్ ఇంచార్జీ మహేష్,జీహెచ్ ఎంసీ రాజేంద్రనగర్ జోన్ ఇంచార్జీ ఎస్ఈ నరేందర్ గౌడ్,ఈఈలు వెంకటశేషయ్య,లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు

# గుండెపుడిలో దేవాలయ భూముల సర్వే

-అన్యాక్రాంతమైన 1ఎకరం 30గుంటల భూమి వెలికితీత..

-హద్దు రాళ్ల ఏర్పాటు..



( హంసకలం వార్త )

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి సంబంధించిన భూములను సోమవారం అధికారులు సర్వే చేసి హద్దు రాళ్లు ఏర్పాటు చేశారు.దేవాలయానికి చెందిన సర్వేనంబర్లు 348, 374,375,376,379లలో ఉన్న మొత్తం 8ఎకరాల13 గుంటల భూమిని అధికారులు సర్వే చేశారు.ఈ సర్వేలో అన్యాక్రాంతానికి గురైన దేవాలయ భూమిలో 1ఎకరం 30గుంటల భూమిని వెలికి తీసి హద్దులను ఖరారు చేశారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా దేవాదాయశాఖ డివిజన్ ఇన్స్పెక్టర్ నందనం కవిత మాట్లాడుతూ...దేవాలయ భూములకు ఏర్పాటు చేసిన హద్దు రాళ్లను ఎవరైనా తొలగించిన,దేవాలయ భూములను ఆక్రమించేందుకు ప్రయత్నించిన దేవాదాయశాఖ చట్టం 30/87ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మరిపెడ ఎస్ఐ గంద్రాతి సతీష్,సర్పంచ్ లకావత్ రవి కుమార్,దేవాదాయశాఖ సర్వేయర్ పి. అనిల్,జూనియర్ అసిస్టెంట్ శేఖర్,ఎన్‌డబ్ల్యూఆర్ అసిస్టెంట్ పవన్,దేవాలయ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉరివేసుకుని వృద్ధురాలి ఆత్మహత్య

( హంసకలం వార్త )



పట్టణంలోని మూడో జోన్‌లో వృద్ధురాలు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం చోటుచేసుకుంది.కుమారుడు గసకంటి శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఆయన తల్లి గసకంటి కాంతమ్మ (85)వృద్ధాప్యంతో పాటు అనారోగ్య సమస్యలతో గత కొంతకాలంగా బాధపడుతోందని తెలిపారు.ఈ క్రమంలో శంకర్ భార్య పనిమీద గతవారం క్రితం ఊరికి వెళ్లగా,శంకర్ కూడా రెండు రోజుల క్రితం పని నిమిత్తం బయటకు వెళ్లినట్లు తెలిపారు.ఇంట్లో శంకర్ కుమారుడు వెంకటేష్,కాంతమ్మ మాత్రమే ఉన్నారు. ఆదివారం ఉదయం 9గంటల సమయంలో వెంకటేష్ తన నానమ్మకు వంట చేసి తినమని చెప్పి స్నేహితుడి వివాహానికి వెళ్లాడు.అనంతరం రాత్రి11 గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చి చూడగా కాంతమ్మ ఇంట్లో చున్నితో ఉరివేసుకొని మృతిచెందినట్లు గుర్తించాడు.గత నాలుగు రోజులుగా అనారోగ్య,వృద్ధాప్య సమస్యల కారణంగా కాంతమ్మ సరిగా ఆహారం తీసుకోకపోవడంతో పాటు మానసికంగా కృంగిపోయి జీవితంపై విరక్తి చెంది ఈ ఘటనకు పాల్పడి ఉండవచ్చని కుటుంబ సభ్యులు భావిస్తున్నట్లు తెలిపారు.మృతురాలి కుమారుడు శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోపతి నరేష్ వెల్లడించారు.

## లేబర్ కోడ్ రద్దుకు కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలి

-సిఐటియు మండల నాయకులు కొండ ఉప్పలయ్య



( హంసకలం వార్త )

కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ తీసుకురావటం దురదృష్టకరమని,కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్ వెంటనే చేసేంతవరకు కార్మికులు ఐక్యంగా ఉండి పోరాటాన్ని ఉధృతం చేయాలని సిఐటియు మరిపెడ మండల నాయకులు కొండ ఉప్పలయ్య అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో నోట్ పై చేసిన జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మరిపెడ మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో జీవో పత్రాలను సోమవారం దగ్ధం చేశారు.ఈ సందర్భంగా కొండ ఉప్పలయ్య మాట్లాడుతూ...29కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛతను జరపకుండా కార్మికుల అభిప్రాయాలు తీసుకోకుండా నిద్రాష్టంగా తొలగించడం కేంద్ర ప్రభుత్వం కార్మికులపై కక్షగట్టిందని విమర్శించారు.ఇటీవల కాలంలో బీహార్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేయడానికి పూనుకుంటుందన్నారు.భారత రాజ్యాంగం కల్పించిన కార్మిక చట్టాలు కార్మిక శ్రేయస్సు కోరే విధంగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ కార్మిక హక్కులను అణిచివేసే విధంగా ఉన్నట్లు ఉప్పలయ్య మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా కార్మిక వర్గం కన్నెర చేసిందన్నారు.దేశవ్యాప్తంగా జరిగే పోరాటాలకు కార్మికులు ఐక్యంగా ఉండి ముందుకు రావాలని ఉప్పలయ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కొండ వెంకన్న,సురబోయిన బిక్షం,జనక సైదులు,హేమ శ్రీను,జామ్లు,మంగమ్మ,లక్ష్మి,మల్లయ్య,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించిన

-ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



( హంసకలం వార్త )

చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభను సాధించిన విద్యార్థులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్,చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులను అభినందించి శాలువాతో సత్కరించి, వారికి మిఠాయిలు తినిపించారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...అత్యధిక మార్కులు సాధించిన పదో తరగతి పిల్లలు మంచి మార్కులు సాధించే విషయంలో సహకరించిన ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,మరియు ఉపాధ్యాయులను కూడా వారు అభినందించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో తాను ముందుంటానని,వారికి పాఠశాలలో కావలసిన అన్ని పనులను చేపడతానని,నూతన భవనం పనులు కూడా వెంటనే మంజూరు చేయించి పూర్తి చేయించే విధంగా అన్ని చర్యలు చేపడతానని భరోసా ఇచ్చారు.మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ...ముఖ్యంగా ప్రిన్సిపల్ అంజిరెడ్డి, స్కూల్ యాజమాన్యం పిల్లల పట్ల ప్రత్యేక చొరవ,శ్రద్ధ తీసుకొని గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మెరుగైన ఫలితాలు తెప్పించే విషయంలో అహర్నిశలు కృషి చేశారని,వారికి ఎల్లప్పుడూ వారి సహకారం ఉంటుందని మరొక్కసారి పిల్లలను అభినందిస్తూ ఇంటర్మీడియట్లో కూడా మంచి ర్యాంకులు సాధించాలని ఆల్ ద బెస్ట్ చెప్పారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు సంబోధి శ్రీనుకు ఎమ్మెల్యే చేతుల మీదుగా దళిత రత్న పురస్కారం

( హంసకలం వార్త )



మాల మహానాడు ఆఫ్ ఇండియా పట్టణ అధ్యక్షుడు సంబోధి శ్రీనుకు దళితరత్న పురస్కారం లభించింది. సామాజిక సేవా రంగంలో చేసిన సేవలను గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు.బెల్లంపల్లి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంబోధి శ్రీనును శాలువాతో సత్కరించి,దళిత రత్న అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా సంబోధి శ్రీను మాట్లాడుతూ...మాల మహానాడు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో దళితుల సంక్షేమం,హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరిస్వామి,బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్ యాదవ్,మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు పాల్గొని సంబోధి శ్రీనుకు అభినందనలు తెలియజేశారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా జిల్లాలో సాఫీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కలెక్టర్

-రవాణాలో జాప్యం లేకుండా పటిష్ట చర్యలు..

-కొల్చారం మండల కేంద్రంలో ఫ్యాక్స్ వరి కొనుగోలు కేంద్రం..

-సత్యసాయి రైస్ మిల్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

( హంసకలం వార్త )





రైతులకు ఇబ్బందులు లేకుండా జిల్లాలో సాఫీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని, రవాణాలో జాప్యం లేకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు, అన్లోడింగ్ లో సమస్యలు తలెత్తకుండా మిల్లర్లు సమన్వయంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ కొల్చారం మండల కేంద్రంలోని ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నగేష్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటి వరకు జరిగిన ధాన్యం కొనుగోలు వివరాలు, గన్ని బ్యాగ్ లు సరిపడా పంపిస్తున్నారా లేదా.?కేంద్రాలకు కేటాయించిన లారీలు వస్తున్నాయా.? లేదా.?అలాగే నమోదు అయిన ఓపీఎంఎస్ వివరాల గురించి కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కొల్చారం మండల కేంద్రంలో ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు13 లారీల ధాన్యం ఈసెంటర్ నుండి సత్యసాయి రైస్ మిల్లుకు తరలించడం జరిగిందని,ఈ సెంటర్లో హమాలీల కొరత లేదని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో సివిల్ సప్లై అధికారులు కొనుగోలు కేంద్రాలను తరచూ సందర్శిస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కొల్చారం తాహసిల్దార్ శ్రీనివాస్ చారి, సొసైటీ చైర్మన్ మనోహర్, సీఈవో కృష్ణ,కొల్చారం మండలం సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చిల్కానగర్,బీరప్పగడ్డ డివిజన్లలో రూ.1.48 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

-అభివృద్ధిలో దూసుకుపోతున్న చిల్కానగర్,బీరప్పగడ్డ డివిజన్లు

-ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

( హంసకలం వార్త )





చిల్కానగర్, బీరప్పగడ్డ డివిజన్లలో రూ.1.48 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మాజీ కార్పొరేటర్ బంధాల గీతాప్రవీణ్,తో కలిసి శంకుస్థాపన చేశారు.చిల్కానగర్,బీరప్పగడ్డ డివిజన్లలో రూ.1.48 కోట్లతో పలు కాలనీలు,బస్తీల్లో సీసీరోడ్లు,స్ట్రామ్ వాటర్ డ్రెయిన్,పైప్ లైన్,సీవరేజ్ లైన్ల అభివృద్ధి పనుల శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి రూ.1.48 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్లైన్లు,వర్షపు నీటి కోసం స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ ట్రంక్ లైన్లు,సిసి రోడ్లు దశలవారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు.మాజీ కార్పొరేటర్ బనాల గీత ప్రవీణ్ ఒక ప్రణాళిక బద్ధంగా డివిజన్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని వారిని అభినందించారు.అనంతరం మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ...డివిజన్ లోని బ్యాంక్ కాలనీలో ఆటో స్టాండ్ నుండి ఫణిమెడికల్ షాప్ వరకు స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్,ఆటో స్టాండ్ నుండి వార్డు కార్యాలయం వరకు సిసి రోడ్ల పనులు చేపడుతున్నామని,సాయిరాంనగర్ కాలనీలో డ్రైనేజ్ పైప్ లైన్ పనులు మొదలు పెట్టామని, కళ్యాణ్ పూరిలో డ్రైనేజ్ పైప్ లైన్ పనులను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చొరవతో శంకుస్థాపన చేశామని, అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అభివృద్ధి పనుల ద్వారా తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యుల ప్రతిపాదనలు ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి,కొక్కొండ జగన్, వి.బి.నరసింహ, జల్లి మోహన్, బాలకృష్ణగౌడ్,ముద్దం శ్రీనివాస్ యాదవ్, మాస శేఖర్, రామాంజనేయులు, శ్యాం బంటి, ఒబేద్, సాయిరాంనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, బ్యాంక్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కళ్యాణ్ పురి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, బస్తీ వాసులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలు ప్రారంభం

-ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహణ..

-ఎమ్మెల్యే గడ్డం వినోద్ చేతుల మీదుగా పోస్టర్ల ఆవిష్కరణ..

-ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్

( హంసకలం వార్త )



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక"99రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కళాశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు నిర్వహించనున్న విద్యావారోత్సవాలు సోమవారం ఉదయం ప్రారంభమైనట్లు ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.ఈ నెల11వ తేదీ నుంచి17వ తేదీ వరకు వారం రోజులపాటు విద్యా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుమార్ చేతుల మీదుగా విద్యా వారోత్సవాలు మరియు డిగ్రీ అడ్మిషన్ల పోస్టర్లను ఆవిష్కరించారు. అలాగే అడ్మిషన్ల కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు,అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది,మున్సిపల్ చైర్పర్సన్ దావస్వాతి-రమేష్ బాబు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్,నాయకులు,పత్రికా విలేకరులు పాల్గొన్నారు. కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ అధ్యక్షతన కళాశాలలో విద్యా వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోస్టర్లను ఆవిష్కరించి విద్యార్థులకు అడ్మిషన్ల కరపత్రాలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి,సూపరింటెండెంట్ పి.శ్రీనివాస్,అసిస్టెంట్ ప్రొఫెసర్లు,అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో బక్రీద్ పండుగ జరుపుకోవాలి

-బెల్లంపల్లి ఏసిపి పి.రవికుమార్

( హంసకలం వార్త )



మత సామరస్యంతో,శాంతియుత వాతావరణంలో రానున్న బక్రీద్ పండుగను జరుపుకోవాలని బెల్లంపల్లి ఏసిపి పి.రవికుమార్ సూచించారు. మందమర్రి సర్కిల్ పోలీస్ కార్యాలయంలో మాంసం విక్రయదారులు, గోరక్షక దళ సభ్యులు,వెటర్నరీ వైద్యులు, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్లతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ...ఎట్టి పరిస్థితుల్లోనూ నిషిద్ధ జంతువులను వధించరాదని, చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వధించే జంతువులకు వెటర్నరీ వైద్యుల ద్వారా తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ధృవీకరణ పత్రాలు పొందాలని సూచించారు. పండుగ సమయంలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వ్యర్థాలను రోడ్లపై వేయకుండా మున్సిపల్ నిబంధనల ప్రకారం పారవేయాలని శానిటరీ సిబ్బందికి, నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు.నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని,చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని గోరక్షక దళ సభ్యులకు సూచించారు. ఈ సమావేశంలో సీఐ పర్స రమేష్,ఎస్సై గోపతి నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక..జనసమితి

-ఈనెల 12న జనసమితి ప్లీనరీ

-తెలంగాణ జనసమితి,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు,ప్లీనరీ కమిటీ నిర్వాహన కమిటీ కన్వీనం ఎం.నరసయ్య

( హంసకలం వార్త )

దశాబ్దల కాలం పాటు సాగిన తెలంగాణ పోరాటం ఆత్మగౌరవ పోరాటం..సీమాంధ్ర ఆధిపత్యశక్తుల దోపిడీకి వ్యతిరేకంగా ఈ ప్రాంత అస్థితానికి మూల స్తంభమైన వనరులను కాపాడేందుకు సకలజనులను ఏకం చేసి తెలంగాణ ప్రజల అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి ప్రత్యేకగా నిలిచిన తెలంగాణ ఉద్యమం,ప్రజలందరి ఐక్య పోరాటాల ఫలితంగా అమరుల బలిదానాల సాక్షిగా ఏర్పడిన తెలంగాణలో ఉద్యమ ఆకాంక్షలు అడుగంటిపోయాయి.రాజ్యాంగ విలువలకు కిలోదకాలు ఇస్తూ,ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేశారు.2014 రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అధికారంలోకి వచ్చిన పార్టీ ఒక కుటుంబ పాలనగా, నిరంకుశంగా పరిపాలిస్తూ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను సాధించడంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో విఫలమైంది.ఈ నేపథ్యంలో తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడటానికి తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను సాధించడానికి,ప్రజాస్వామ్య తెలంగాణను నిర్మించడానికి,ఆనాటి కుటుంబ పాలనను గద్దించటానికి ఒక రాజకీయ వేదిక అనివార్యమైంది.ఈ నేపథ్యంలో నాటి తెలంగాణ ఉద్యమకారులు,ప్రజాస్వామ్యవాదులు,రాజకీయ జేఏసీ చైర్మన్గా ఉన్న కోదండరాం మాత్రమే ఈ తెలంగాణ అస్తిత్వానికి ప్రత్యేకంగా నిలబడగలడని విశ్వసించారు.రాజకీయ పార్టీ ద్వారానే అది సాధ్యమవుతుందని ఆలోచించి ఏదో మదనం జరిపిన అనంతరం 2018లో ఏప్రిల్ 29న తెలంగాణ జనసమితికి అంకురార్పణ చేశారు.తెలంగాణ అస్తిత్వానికి,ఉద్యమ ఆకాంక్షల వేదికగా తెలంగాణ జన సమితి ఆనాటి ఉద్యమ రథసారథి,సకలజనుల సేనాని,రాజకీయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలో ఆవిర్భవించింది.ఉద్యమ సంస్థగా,ఉద్యమ పార్టీగా చెప్పుకుంటూ వచ్చిన టిఆర్ఎస్ పార్టీ అనంతరం భారత రాష్ట్ర సమితిగా మారిపోయింది.తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ తో పాటు కాంగ్రెస్ బిజెపి వంటి జాతీయ పార్టీలు మాత్రమే ఉనికిలో ఉండి రాజకీయాలను శాసిస్తున్నాయి. నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం సీమాంధ్ర పాలన విధానాలనే కొనసాగిస్తూ కాంట్రాక్టులు, కమిషన్లు, నోట్లు ఓట్లు, సీట్లు కేంద్రంగా పాలన సాగిస్తున్న ఈ సమయంలో రాజకీయ మార్పు కోసం ప్రత్యామ్నాయ రాజకీయాలను తెరపైకి తీసుకువచ్చింది. .డబ్బులేని రాజకీయాలను, ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించాలని సూచించింది. రాజకీయాలు ఖరీదైన వ్యాపారం అనే భావనను చరదీసి సామాన్యులకు రాజకీయాల్లో స్థానం కల్పించాలనే లక్ష్యంతో జన సమితి పలు స్థాయిలో పోరాటం కొనసాగిస్తుంది. పార్టీ ఆవిర్భావం నాటి నుంచి నిరుద్యోగ సమస్యలను తెరమీదకి తీసుకొచ్చి కొలువులకై కొట్లాట ఉద్యమాన్ని చేపట్టింది.గోదావరి పరివాహక ప్రాంతంలో పోడు భూముల కోసం సాగిన ఆదివాసి ఉద్యమాలకు అండగా నిలిచింది.ఆర్టీసీ కార్మికులు కొనసాగించిన సమ్మెకు మద్దతు పలికింది. ధర్నాచౌక్ నిషేధంపై ప్రత్యక్ష పోరాటంతో పాటు న్యాయస్థానాల్లో పార్టీ తరపున కేసు వేసి తిరిగి ప్రజాస్వామ్యాన్ని, స్వేచ్ఛను కాపాడే విధంగా ఇందిరా పార్క్ ధర్నాచౌక్ లో ధర్నాలు చేసుకోవడానికి కృషి చేసింది. 2023 రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన సాగించడానికి, ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ, రైతులు,కార్మిక,కర్షకుల సమస్యలను పరిశీలించడానికి తనదైన శైలిలో కోదండరాం ప్రయత్నం ముమ్మరంగా సాగుతుంది. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ



పార్టీలలో ఒక్కొక్కరిది ఒక విధానం.తెలంగాణ పోరాటం,ఉద్యమ ఆకాంక్షలు,తెలంగాణ అస్తిత్వం అనే నినాదాలతో ముందుకు సాగుతున్న ఏకైక తెలంగాణ పార్టీ తెలంగాణ జన సమితి.ఈ నేపథ్యంలో తెలంగాణ జనసమితి ఆవిర్భవించి ఎనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకుని తొమ్మిదవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ఈ నేపథ్యంలో మే12న పార్టీ నాల్గవ ప్లీనరీ సమావేశాలను హైదరాబాదులోని జలవిహార్ లో ఘనంగా నిర్వహిస్తుంది.ఈ సమావేశాలకు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ జన సమితి శ్రేణులతో పాటు తెలంగాణ ఉద్యమకారులు ప్రజాసంఘాల నాయకులు మేధావులు హాజరై పలు అంశాలపై చర్చించనున్నారు. ప్లీనరీ సమావేశాలకు హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లోని జలవిహారులు ఉదయం10 గంటలకు ప్రారంభమయ్యే సమయానికి ముందు కళాకారులు ఉద్యమకారులు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం గారికి ఘన స్వాగతం పలకడానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. సమావేశాలకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

# వరిగుంతం గ్రామంలో గ్రామసభకు సర్పంచ్ గెర్హాజరు





-సర్పంచ్ వైఖరిపై వార్డు సభ్యులు ,గ్రామస్తుల ఆగ్రహం..

( హంసకలం వార్త )

గ్రామ సర్పంచ్ ఒంటెద్దు పోకడలపై గ్రామస్థులు, వార్డు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన సోమవారం కొల్చారం మండలం వరిగుంతంలో జరిగింది. సోమవారం ఉదయం గ్రామసభ నిర్వహించనున్నట్లు సాటింపు వేయడంతో గ్రామస్తులు, వార్డు సభ్యులు, ఉపసర్పంచ్ వీరేశం తదితరులు హనుమాన్ మందిరం వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. అయినప్పటికీ సర్పంచ్ గ్రామంలోనే ఉండి గ్రామసభకు రాలేదు.సర్పంచ్ గ్రామపంచాయతీ పనులు తన ఇష్టం ఉన్న పద్ధతిలో చేస్తున్నట్లు వార్డు సభ్యులు,గ్రామసభలు ప్రజల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో సమస్యలు పరిష్కరించడంపై సర్పంచ్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు గ్రామస్తులు, వార్డు సభ్యులు ఆరోపించారు. వెంటనే సర్పంచ్ తన వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు.గ్రామంలో సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని, గ్రామాభివృద్ధి విషయంలో, పంచాయతీ నిధుల ఖర్చుల విషయంలో వార్డు సభ్యులకు ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామస్తులు వార్డు సభ్యులు డిమాండ్ చేశారు.

-డిపిఓకు,జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత..

గ్రామపంచాయతీ నిధుల అవకతవకలకు పాల్పడిన గ్రామ సర్పంచ్ పై చర్య తీసుకోవాలని డిపిఓ, మరియు జిల్లా కలెక్టర్,కు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీదేవి,ఉపసర్పంచ్ బాంచ వీరేశం, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్,లు అక్కగారి శ్రీధర్ గౌడ్,నీరుడి లక్ష్మయ్య, లంబాడి చందర్ ,సహకార సంఘం అధ్యక్షులు చిన్నారపు ప్రభాకర్, మాజీ అధ్యక్షులు గుడాల నరసింహులు, మాజీ ఎంపీటీసీ తుడుము రామకృష్ణ,ఎండి సాజిత్ ఖాన్, గ్రామ పెద్దలు ఆకుల పెంటయ్య,జోగిపేట విట్టల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# సమ్మర్ క్యాంప్ ను మండలంలోని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోండి





-విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు సమ్మర్ క్యాంప్

-తహసిల్దార్ సతీష్ కుమార్ శర్మ

( హంసకలం వార్త )

విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనే కాకుండా వారిలోని సృజనాత్మకత,ఆత్మవిశ్వాసం,వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే లక్ష్యంతో మోడల్ పాఠశాలలో సమ్మర్ క్యాంప్(వేసవి శిక్షణ శిబిరం)ను నిర్వహిస్తున్నామని,మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ,ఎంపీడీవో ఎన్.రాజేశ్వర్,మండల విద్యాధికారి రాథోడ్ రమేష్, లు కోరారు.మండల కేంద్రంలోని పీఎంశ్రీ తెలంగాణ మోడల్ పాఠశాలడజూనియర్ కళాశాలలో సోమవారం నిర్వహించిన"సమ్మర్ క్యాంప్--2026" కార్యక్రమాన్ని వారు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ... విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఇందులో భాగంగా ఆర్ట్&క్రాఫ్ట్,డాన్స్,యోగా, స్టిచింగ్, ఇండోర్ గేమ్స్ వంటి పలు వినూత్న కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సమ్మర్ క్యాంప్ ఈనెల11నుండి 25వ తేదీ వరకు మొత్తం 15రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,క్యాంప్లో పాల్గొని విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి తల్లి దండ్రులు తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మన్, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధా నోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఆవుల రాజిరెడ్డి



( హంసకలం వార్త )

శివంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులైన ముద్దగల్ల కవిత-నరేష్ నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి హాజరై ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ పథకం ద్వారా ప్రతి ఇంటికి ఇందిరమ్మ ఇంటిని అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని,ప్రజా సంక్షేమం కోసం వేలకోట్ల రూపాయలు కేటాయిస్తున్న ప్రభుత్వం అని చెప్పారు. త్వరలోనే రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు రాబోతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా,కుమార మాజీ సర్పంచ్ మాధవరెడ్డి,పిల్లుట్ల సర్పంచ్ బుర్ర మురళిగౌడ్,వెల్దుర్తి ఎక్స్ ఎంపిపి నరేందర్ రెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి,మాజీ జెడ్పిటిసిలు లక్ష్మీకాంతరావు,కమలాపూల్ సింగ్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మురళిగౌడ్, దొంతి ఉపసర్పంచ్ శ్రీనివాస్,పిఏసిఎస్ డైరెక్టర్ వీరస్వామి,వారాల గణేష్,బిచ్చుందు అంజయ్య,బిజి పురం సత్తయ్య,ప్రభు లింగంగౌడ్, వెతుకు మల్లేష్,దావూద్, కమలయ్యగారి వెంకటేష్,వజ్ఞ నగేష్,వెంకటేష్,వజ్ఞ శ్రీనివాస్,వార్డ్ మెంబర్లు ఈసరపు రాజు,కోల కిషన్,దేవనబోయన కృష్ణ మరియు సద్దాం సోను, అంజి, సల్మాన్, కుమ్మరి హనుమంతు,గొల్ల యాదయ్య,గొల్ల మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్లూరు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో జనగణన--2027 అవగాహన ర్యాలీ నిర్వహణ




( హంసకలం వార్త )

కల్లూరు పట్టణంలో జనగణన--2027 కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మున్సిపల్ కమిషనర్ సిహెచ్. రాజశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ సిహెచ్. రాజశేఖర్ మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి జనగణన ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రతి కుటుంబం సరైన సమాచారం అందించడం ద్వారా ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడానికి దోహదపడుతుందని చెప్పారు. ప్రజలు జనగణన సిబ్బందికి సహకరించి నిజమైన వివరాలు అందించాలని కోరారు. ర్యాలీలో పాల్గొన్న వారు "జనగణన--2027 విజయవంతం చేయండి", "ప్రతి వ్యక్తి వివరాలు నమోదు చేయండి" వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ కొనసాగి ప్రజల దృష్టిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, సెన్సెస్ డీలింగ్ అసిస్టెంట్ ఎం తనుజ , వార్డ్ ఆఫీసర్స్, ఏనుమరేటర్స్, సూపర్వైజర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం.హాజరైన

-షబ్బీర్ అలీ

( హంసకలం వార్త )




భిక్కనూరు పట్టణంలోని ఎస్.వి గార్డెన్లో భిక్కనూరు మండల యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరై యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మరియు పట్టణ అధ్యక్షులకు నియామక పత్రాలను షబ్బీర్ అలీ చేతుల మీద,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇలియాస్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ అందజేశారు. ఈ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ...యువజన కాంగ్రెస్ అనేది కేవలం ఒక రాజకీయ విభాగం మాత్రమే కాదని,భవిష్యత్ నాయకత్వాన్ని తయారు చేసే పాఠశాల అని పేర్కొన్నారు.దేశం, రాష్ట్రంలో ఎన్నో గొప్ప నాయకులు యువజన కాంగ్రెస్ నుంచే ఎదిగారని గుర్తు చేశారు. తాను యువజన కాంగ్రెస్లో పనిచేసిన రోజులను గుర్తు చేసుకుంటూ,ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నామని తెలిపారు. అసెంబ్లీలోకి చొచ్చుకెళ్లిన ఉద్యమంలో పాల్గొన్నందుకు నెలరోజుల పాటు జైలుశిక్ష అనుభవించానని,కానీ ప్రజల కోసం చేసిన ఆ పోరాటమే తన రాజకీయ జీవితానికి బలమైందని చెప్పారు. కేవలం 30సంవత్సరాల వయసులోనే మంత్రి అయ్యానంటే దానికి కారణం యువజన కాంగ్రెస్లో చేసిన పోరాటాలేనని వివరించారు.యువత ఎప్పుడూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రతిపక్షాల అవినీతి,ప్రజావ్యతిరేక విధానాలపై ధైర్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

# ప్రధాని మోదీ బంగారం కొనొద్దన్నారు.. అసలు కారణమిదే..





**ఇంటర్నెట్ డెస్క్:** భారతీయులకు బంగారం మీద ఎప్పటినుంచో మక్కువ ఉందనేది రహస్యమేమీ కాదు. పసిడి వినియోగదారులలో ప్రపంచంలోనే అతిపెద్ద దేశాల్లో ఒకటిగా ఉంది భారత్. అయితే.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా బంగారం ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటుతున్నాయి. ఈ ప్రతికూల ప్రభావాల నుంచి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు పసిడి కొనుగోళ్లను ఏడాదిపాటు తగ్గించాలని తన హైదరాబాద్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. దీంతో పాటు అనవరసమైన విదేశీ ప్రయాణాలు తగ్గించాలనీ సూచించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ వినియోగంలోనూ జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. విదేశీ మారక నిల్వలను కాపాడుకోవడం, దిగుమతుల భారాన్ని తగ్గించడం కోసం ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు మోదీ. ప్రపంచంలోనే అతిపెద్ద బంగారం వినియోగ దేశాల్లో భారత్ ఒకటి. దేశీయ అవసరాల్లో దాదాపు 90 శాతం వరకు బంగారం దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఏటా 700 నుంచి 800 టన్నుల వరకు పసిడిని విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది భారత్. అంతర్జాతీయ మార్కెట్లో ధరలు పెరగడంతో ఈ వ్యయం మరింత పెరిగింది. 2025-26 ఆర్థిక ఏడాదిలో బంగారం దిగుమతుల విలువ రికార్డు స్థాయిలో 71.98 బిలియన్ డాలర్లకు చేరినట్లు నివేదికల ద్వారా స్పష్టమవుతోంది. ఇదే సమయంలో చమురు దిగుమతుల భారం కూడా పెరగడంతో దేశ వాణిజ్య లోటు మరింత విస్తరించింది. ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ప్రస్తుత పరిస్థితుల్లో బంగారం దిగుమతులు పెరగడం రూపాయి విలువపై ఒత్తిడిని పెంచుతోంది. విదేశీ మారక నిల్వలూ తగ్గే ప్రమాదం ఉంది. ఇటీవల ఫారెక్స్ నిల్వలు గణనీయంగా తగ్గాయని రిజర్వ్ బ్యాంక్ గణాంకాలు వెల్లడించాయి. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం కారణంగా ముడి చమురు ధరలు పెరగడం భారత్‌కు ఆందోళన కలిగిస్తోంది. దేశ అవసరాల్లో సుమారు 80-85 శాతం చమురు దిగుమతుల ద్వారానే రావడమే ఇందుకు ప్రధాన కారణం. ఇక.. ప్రధాని మోదీ వ్యాఖ్యల ప్రభావం నేటి స్టాక్ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపింది. ప్రముఖ జ్యువెలరీ కంపెనీల షేర్లు భారీగా పడిపోయాయి. అయితే నిపుణులు దీర్ఘకాలంలో పసిడికి డిమాండ్ తగ్గదని చెబుతున్నారు. భారతీయులలో బంగారానికి పెట్టుబడి, పొదుపు, సంప్రదాయం పరంగా ప్రత్యేక స్థానం ఉందని విశ్లేషిస్తున్నారు. తాత్కాలికంగా కొనుగోళ్లు మందగించినా.. భవిష్యత్తులో మళ్లీ డిమాండ్ పెరిగే అవకాశముందని అభిప్రాయపడుతున్నారు.

# సూచీలకు భారీ నష్టాలు.. సెన్సెక్స్ 1300 పాయింట్లు డౌన్.. కారణాలు ఇవే..




అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరగడం దేశీయ సూచీలకు ప్రతికూలంగా మారింది. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 4.3 శాతం పెరిగి 105 డాలర్లు చేరుకుంది. మరోవైపు శుక్రవారం విదేశీ మదుపర్లు రూ.4110 కోట్ల విలువైన షేర్లను అమ్మేశారు. విదేశీ మదుపర్ల నిధుల ఉపసంహరణ కొనసాగుతుండడం కూడా సూచీల నష్టాలకు కారణంగా మారింది పశ్చిమాసియలో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధాని మోదీ తాజాగా పొదుపు చర్యల గురించి చేసిన వ్యాఖ్యలు కూడా సూచీలను కిందకు లాగాయి. అలాగే ఇరాన్-అమెరికా మధ్య తాజా శాంతి చర్చలు కూడా ఫలించకపోవడం ప్రతికూలంగా మారింది. మరోవైపు డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి (95.31) మరింతగా పతనమైంది. ఇన్ని ప్రతికూలతల నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాలను చవిచూశాయి. గత సెషన్ ముగింపు (77,328)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 700 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత ఆ నష్టాలు మరింత పెరిగాయి. చివరకు సెన్సెక్స్ 1312 పాయింట్ల నష్టంతో 76,015 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 360 పాయింట్ల నష్టంతో 23,815 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్, నిఫ్టీలో వోడాఫోన్ ఐడియా, టాటా కన్జ్యూమర్ ప్రోడక్ట్, యూపీఎల్, లారస్ ల్యాబ్స్, టొరెంట్ ఫార్మా మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. కల్యాణ్ జువెల్లర్స్, ఏబీబీ ఇండియా, టైటాన్ కంపెనీ, స్విగ్గీ, సీమన్స్ మొదలైన షేర్లు నష్టాలు మూటగట్టుకున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 870 పాయింట్లు కోల్పోయింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 852 పాయింట్లు నష్టపోయింది.

# ఎక్కడైనా, ఎప్పుడైనా... రియల్ ఎస్టేట్ ను ప్రభావితం చేసే అంశాలు ఇవే!



భారతదేశంలో అనుభవజ్ఞులైన రియల్ ఎస్టేట్ ఇన్వెస్టర్లు "మార్కెట్‌ను పట్టించుకోకండి, మ్యాప్‌ను కొనండి" అనే సూత్రాన్ని పాటిస్తుంటారు. ప్రభుత్వాలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రకటించినప్పుడు ఈ సూత్రం మరింత ప్రాధాన్యత సంతరించుకుంటుంది. హైవేల పక్కన, పారిశ్రామిక ప్రాజెక్టులు, ఎయిర్ పోర్టుల పక్కన స్థలాలకు విపరీతమైన డిమాండ్ ఉండడమే ఈ సిద్ధాంతానికి నిదర్శనం. దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న ఎక్స్‌ప్రెస్‌వేలు, కొత్తగా వస్తున్న ఎయిర్‌పోర్టులు, మెట్రో నెట్‌వర్క్‌లు కేవలం ప్రయాణ సౌకర్యాలను మెరుగుపరచడమే కాదు, రియల్ ఎస్టేట్ ముఖచిత్రాన్ని సమూలంగా మార్చేస్తున్నాయి. నగరాల సరిహద్దులను చెరిపేస్తూ, ఒకప్పుడు మారుమూలలుగా ఉన్న ప్రాంతాలను నేడు పెట్టుబడులకు స్వర్గధామాలుగా మారుస్తున్నాయి.

**మౌలిక వసతులతో రియల్ ఎస్టేట్ గమనం**

ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనపై భారీగా దృష్టి సారించింది. ఎకనామిక్ సర్వే 2025-26 ప్రకారం, 2014 నుంచి జాతీయ రహదారుల నెట్‌వర్క్ దాదాపు 60% విస్తరించింది. హై-స్పీడ్ కారిడార్ల పొడవు 100 కిలోమీటర్ల నుంచి 5,000 కిలోమీటర్లకు పెరిగింది. 2026-27 బడ్జెట్‌లోనూ మూలధన వ్యయాన్ని 11.5% పెంచి రూ.12.2 లక్షల కోట్లకు చేర్చారు. ఈ ప్రాజెక్టుల ప్రకటన వెలువడిన వెంటనే ఆయా ప్రాంతాల్లో భూముల ధరలు ఒక్కసారిగా పెరుగుతాయి. ప్రాజెక్టు పనులు ఆలస్యమైతే ధరలు కొంత తగ్గుముఖం పడతాయి, కానీ ప్రాజెక్టు పూర్తయి, అందుబాటులోకి రాగానే ధరలు మళ్లీ ఉవ్వెత్తున ఎగసిపడతాయి. ఇది రియల్ ఎస్టేట్‌లో ఒక సాధారణ చక్రం.

# ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్.. టాప్‌లో ఇండియా




**హైదరాబాద్:** వన్డే వార్షిక ర్యాంకింగ్స్ జాబితాను ఐసీసీ తాజాగా విడుదల చేసింది. భారత జట్టు 118 రేటింగ్ పాయింట్లతో మరోసారి తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. న్యూజిలాండ్ 113 పాయింట్లతో రెండో స్థానంలో ఉండగా.. 109 పాయింట్లతో ఆస్ట్రేలియా మూడో స్థానంలో కొనసాగుతోంది. ఈ క్రమంలో పాకిస్థాన్(98)ను వెనక్కి నెట్టింది. టాప్ 10 జట్ల జాబితాలో ఎలాంటి మార్పు లేదు. శ్రీలంక(96), అఫ్గానిస్థాన్(93), ఇంగ్లండ్(89), బంగ్లాదేశ్(84), వెస్టిండీస్(74) పాయింట్లతో ఆ తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి. ఐర్లాండ్ 54 పాయింట్లతో 11వ స్థానానికి చేరి జింబాబ్వేను వెనక్కి నెట్టింది. జింబాబ్వే 53 పాయింట్లతో 12వ స్థానానికి పడిపోయింది. మరోవైపు అమెరికా 46 పాయింట్లతో 13వ స్థానానికి ఎగబాకి స్కాట్లాండ్‌ను అధిగమించింది. స్కాట్లాండ్ ప్రస్తుతం 44 పాయింట్లతో 14వ స్థానంలో ఉంది. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ జాబితాలోనూ టీమిండియానే అగ్రస్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే. ఐసీసీ ప్రకటించిన నిబంధనల ప్రకారం 2027 మార్చి 31 నాటికి ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాప్ 8లో నిలిచే జట్లు నేరుగా వన్డే వరల్డ్ కప్ 2027కు అర్హత సాధిస్తాయి. ఆతిథ్య దేశాలైన సౌతాఫ్రికా, జింబాబ్వే ఇప్పటికే టోర్నీకి నేరుగా అర్హత పొందాయి. ఈ నేపథ్యంలో దక్షిణాఫ్రికా టాప్ 8లోనే కొనసాగితే 9వ స్థానంలో ఉన్న మరో జట్టుకు ప్రత్యక్ష అర్హత లభించే అవకాశం ఏర్పడనుంది. దీంతో ప్రస్తుతం 9వ స్థానం కోసం పోటీ ఆసక్తికరంగా మారింది.

# ఐపీఎల్ 2026: ఫ్రాంచైజీ ఓనర్లకు బీసీసీఐ హెచ్చరిక!




**ఇంటర్నెట్ డెస్క్:** ఐపీఎల్ 2026 ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. లీగ్ స్టేజ్ దాదాపు ముగింపు దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలో ఐపీఎల్ ఫ్రాంచైజీ ఓనర్ల తీరుపై బీసీసీఐ అసంతృప్తి వ్యక్తం చేసింది. బోర్డు జారీ చేసిన నిబంధనలను కొందరు జట్టు యజమానులు ఉల్లంఘిస్తున్నారని గుర్తించింది. ఇకపై రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఇటీవలే ఐపీఎల్ ఫ్రాంచైజీలకు ప్రత్యేక మార్గదర్శకాలు పంపించారు. మ్యాచ్ జరుగుతున్న సమయంలో జట్టు యజమానులు ప్లేయింగ్ ఏరియాలోకి రావొద్దని, ప్లేయర్లు లేదా సపోర్ట్ స్టాఫ్‌తో ప్రత్యక్షంగా మాట్లాడకూడదని స్పష్టం చేశారు. అయితే కొందరు ఓనర్లు ఈ నిబంధనలను పట్టించుకోవడం లేదని బీసీసీఐ గుర్తించింది. 'ఐపీఎల్ ఫ్రాంచైజీ ఓనర్లకు ఇప్పటికే వార్నింగ్ ఇచ్చాం. డగౌట్ సమీపంలో యజమానులు తిరుగుతూ కనిపించారు. మరికొందరు మొబైల్ ఫోన్లతో మైదానంలోకి వచ్చి ఫొటోలు కూడా తీశారు. వాటికి సంబంధించిన ఆధారాలు కూడా ఉన్నాయి. పలుమార్లు హెచ్చరించినా వారి తీరులో మార్పు రాలేదు. అందుకే ఇదే రిపీట్ అయితే కఠిన చర్యలు తప్పవు' అని ఐపీఎల్‌కు సంబంధించిన అధికారి వెల్లడించారు. ఇదిలా ఉండగా, ఐపీఎల్ 2026 సీజన్‌లో 'హనీ ట్రాప్' ప్రమాదాలపై కూడా బీసీసీఐ అన్ని ఫ్రాంచైజీలను అప్రమత్తం చేసింది. ఆటగాళ్లు లేదా అధికారులపై లైంగిక వేధింపుల వంటి ఆరోపణలు వచ్చే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించింది. హై ప్రొఫైల్ క్రీడా వాతావరణాల్లో ఇలాంటి ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయని, ప్రతి ఫ్రాంచైజీ అప్రమత్తంగా వ్యవహరించాలని దేవజిత్ సైకియా సూచించారు. ఈ నేపథ్యంలో బీసీసీఐ, ఐపీఎల్ ఆపరేషన్స్ సభ్యులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ఈ బృందాలు హోటల్ గదుల్లో తనిఖీలు నిర్వహిస్తుంటాయి. అనుమతి లేని వ్యక్తులు.. ఆటగాళ్ల గదుల్లోకి ప్రవేశించినట్లు తేలితే కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని బీసీసీఐ హెచ్చరించింది.

# ‘బ్యాచ్ మేట్స్’ (జియో హాట్ స్టార్) సిరీస్ రివ్యూ!




కాలేజ్ నేపథ్యంతో కూడిన కంటెంట్ తో గతంలో చాలానే సిరీస్ లు వచ్చాయి. అలాగే ఇప్పుడు మరో సిరీస్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సిరీస్ పేరే ‘బ్యాచ్ మేట్స్’. శ్రీహర్ష శెట్టి దర్శకత్వం వహించిన ఈ సిరీస్, ఏప్రిల్ 30వ తేదీ నుంచి ‘జియో హాట్ స్టార్’లో మొదలైంది. ముందుగా 4 ఎపిసోడ్స్ ను స్ట్రీమింగ్ కి తీసుకొచ్చారు. ప్రతి గురువారం కొత్త ఎపిసోడ్స్ వదులుతూ వెళుతున్నారు. ప్రస్తుతం 8 ఎపిసోడ్స్ అందుబాటులోకి వచ్చాయి. హైదరాబాద్ లోని ఒక ఇంజనీరింగ్ కాలేజ్ లో సిద్ధార్థ్ .. మహేశ్ .. సంహిత .. గోల్డీ కొత్తగా జాయిన్ అవుతారు. సిద్ధార్థ్ తల్లి మాలారెడ్డి (భావన) ఒక డాక్టర్. కెరియర్ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండమని ఆమె సిద్ధార్థ్ కి పదే పదే చెబుతూ ఉంటుంది. ఇంట్లో ఒక ఆత్మీయ పూర్వకమైన వాతావరణం లేకపోవడం, సిద్ధార్థ్ కి అసంతృప్తిని కలిగిస్తూ ఉంటుంది. కాలేజ్ లో స్నేహతుల కారణంగా అతను ఆ బాధను మరిచిపోతుంటాడు. కాలేజ్ లో సుహాస్ కి అంతా భయపడుతుంటారు. అతను సీనియర్ అని మాత్రమే కాదు, డీన్ కొడుకు కావడం మరో కారణం. కాలేజ్ లో రౌడీయిజం చెలాయిస్తూ అతను కాలక్షేపం చేస్తుంటాడు. సిద్ధార్ బ్యాచ్ కాలేజ్ లో చేరిన తొలి రోజులలోనే సుహాస్ తో గొడవ జరుగుతుంది. అప్పటి నుంచి అతను ఈ బ్యాచ్ ను టార్గెట్ చేస్తూ వేధిస్తుంటాడు. తన కారణంగా సంహిత .. గోల్డీ ఇబ్బంది పడుతుండటంతో, తమని వదిలేయమని సుహాస్ ను సిద్ధార్థ్ కోరతాడు. కాలేజ్ స్టాఫ్ రూమ్ లో .. ఫలానా ర్యాక్ లో ఉన్న ఒక కవర్ తీసుకొచ్చి తనకి ఇస్తే ఇక వాళ్ల జోలికి రానని సుహాస్ అంటాడు. తన బ్యాచ్ తో కలిసి ఒక రాత్రివేళ కాలేజ్ స్టాఫ్ రూమ్ లోకి వెళ్లిన సిద్ధార్థ్ ఆ కవర్ ను చేజిక్కించుకుంటాడు. ఆ కవర్లో మరునాడు జరగవలసిన ఎగ్జామ్ కి సంబంధించిన క్వశ్చన్ పేపర్స్ ఉంటాయి. ఆ తరువాత ఏం జరుగుతుంది? సిద్ధార్థ్ బ్యాచ్ ఎలాంటి పరిణామాలను ఫేస్ చేయవలసి వస్తుంది? అనేది మిగతా కథ.

ఎక్కడెక్కడి నుంచో సిటీకి వచ్చి ఇంజనీరింగ్ కాలేజ్ లలో చేరేవాళ్లు ఉంటారు. రకరకాల ఫ్యామిలీ నేపథ్యాల నుంచి వచ్చిన స్టూడెంట్స్ పై ఆ ప్రభావం కనిపిస్తూ ఉంటుంది. చదువుకోవడం కోసం వచ్చిన స్టూడెంట్స్ కొందరైతే .. వాళ్లను చెడగొట్టడం కోసమే వచ్చినట్టుగా కనిపించేవారు మరికొందరు. ప్రేమ పేరుతో పెడతోవ పట్టేవారు కొందరైతే, అమాయకత్వం కారణంగా ఆవేదన చెందేవారు మరికొందరు. ఇక డబ్బు – అధికారం ఉన్నవారికి వత్తాసు పలికే యాజమాన్యం మరొకవైపు. ఇలా ఒక వైపున స్టూడెంట్స్ .. మరో వైపున యాజమాన్యం ధోరణి చుట్టూ అల్లుకున్న కథ ఇది. ఈ కథలో ఎక్కువ భాగం ఇంజనీరింగ్ కాలేజ్ చుట్టూ తిరుగుతుంది. మధ్యమధ్యలో ఆయా స్టూడెంట్స్ ఫ్యామిలీ నేపథ్యాలను టచ్ చేస్తూ వెళ్లారు. అటు ఇంటి దగ్గర గానీ .. ఇటు కాలేజ్ లో గాని ఒక సరైన వాతావరణం లేనప్పుడు స్టూడెంట్స్ ఎలాంటి అయోమయానికి లోనవుతారు? అనే విషయాన్ని ఆవిష్కరించడానికి తమవంతు ప్రయత్నం చేశారు. కాలేజ్ లలో సీనియర్స్ ధోరణి ఎలా ఉంటుంది? కొత్తగా వచ్చిన స్టూడెంట్స్ పట్ల వాళ్లు ఎలా ప్రవర్తిస్తారు? ర్యాగింగ్ కారణంగా స్టుడెంట్స్ ఎలాంటి ఇబ్బందులు పడుతుంటారు? అనే విషయాలను ప్రెజెంట్ చేసిన విధానం బాగుంది. అలాగే యాజమాన్యం ఎవరికో కొమ్ము కాయడానికి ప్రయత్నించడం వలన, మిగతా స్టూడెంట్స్ జీవితాలు ఎలా ‘బలి’ అవుతాయనే విషయాన్ని ఆవిష్కరించారు. అయితే ఈ 8 ఎపిసోడ్స్ లోని కథవరకూ చూసుకుంటే, చాలా కాలంగా చూస్తూ వచ్చిన సన్నివేశాలే మళ్లీ మనకళ్ల ముందు కదులుతున్నట్టుగా అనిపిస్తుంది. లవ్ .. ఫ్రెండ్షిప్ కి సంబంధించిన సన్నివేశాలు కూడా చాలా నీరసంగా కొనసాగుతాయి. అలాగే కాలేజ్ రౌడీయిజం కూడా అంత ఎఫెక్టివ్ గా ఏమీ అనిపించదు. ఇక కామెడీ నవ్వించకపోగా కాస్త ఇబ్బంది పెడుతుందనే చెప్పాలి. 8 ఎపిసోడ్స్ మొత్తంగా చూసుకుంటే, చెప్పిన కథ చాలా తక్కువ. గతంలో చూసిన సన్నివేశాలని తిరగేసి మరగేసి సాగదీస్తూ వెళ్లారు. లవ్ .. కామెడీ .. ఫ్రెండ్షిప్ .. ఎమోషన్స్ ఏవీ కూడా కనెక్ట్ కాలేకపోయాయి. ఆర్టిస్టుల నటన కూడా అంతంత మాత్రంగానే అనిపిస్తుంది. ఆ పాత్రల ద్వారా ప్రేక్షకులను కథలోకి తీసుకుని వెళ్లలేకపోయారు. సంభాషణలు కూడా చాలా పేలవంగా అనిపిస్తాయి. కృతకంగా అనిపించే సన్నివేశాలు, ఆడియన్స్ ను కథలో భాగం కాకుండా చేస్తుంటాయి. కథ .. కథనం .. పాత్రలను డిజైన్ చేసే విధానంలో .. ఆ పాత్రల నుంచి అవుట్ పుట్ ను రాబట్టే విషయంలో మరింత కసరత్తు చేసి ఉంటే బాగుండేది. ఫొటోగ్రఫీ .. నేపథ్య సంగీతం .. ఎడిటింగ్ ఓ మాదిరిగా అనిపిస్తుంది. ఇంతవరకూ నడిచిన కథ అయితే రొటీన్. ఇక మిగిలిన ఎపిసోడ్స్ ఎలా ఉంటాయనేది చూడాలి.

# చిరంజీవి ‘విశ్వంభర’ రెండు పార్టులా? “నిజమా” అంటూ దర్శకుడి సెటైర్!



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న భారీ చిత్రం ‘విశ్వంభర’ పై సోషల్ మీడియాలో వస్తున్న ఓ కీలక ప్రచారానికి దర్శకుడు వశిష్ట తెరదించారు. ఈ సినిమాను రెండు భాగాలుగా విడుదల చేయనున్నారంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. దీంతో ఈ సినిమా విడుదలపై నెలకొన్న ఓ ప్రధాన సందేహానికి తెరపడినట్లయింది. ‘విశ్వంభర’ రెండు భాగాలుగా రాబోతోందంటూ ఇటీవల ప్రచారం జోరుగా సాగింది. దీనిపై ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు దర్శకుడు వశిష్ట స్పందిస్తూ.. “ఓహో, నిజమేనా?” అని వ్యంగ్యంగా బదులిచ్చారు. ఆయన సమాధానంతో ఈ చిత్రం ఒకే భాగంగా ప్రేక్షకుల ముందుకు రానుందని తేలిపోయింది. వశిష్ట దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ సంస్థ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. సోషియో ఫాంటసీ కథాంశంతో రూపొందుతున్న ఈ సినిమాలో చిరంజీవి సరసన త్రిష కథానాయికగా నటిస్తున్నారు. సృష్టి, స్థితి, లయ అనే అంశాల చుట్టూ ఈ కథ సాగుతుందని సమాచారం. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి దీనికి సంగీతం అందిస్తుండటంతో అంచనాలు మరింత పెరిగాయి. ఈ చిత్రంలో ఆషిక రంగనాథ్, రమ్య పసుపులేటి, ఇషా చావ్లా వంటి ఇతర తారలు కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. వాస్తవానికి ఈ సినిమాను ఎప్పుడో విడుదల చేయాలని భావించినా, చిత్రీకరణలో జాప్యం కారణంగా వాయిదా పడింది. ప్రస్తుతం సినిమా షూటింగ్ ఏ దశలో ఉందనే దానిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.


# ఇండస్ట్రీలో లింగ వివక్ష పై కృతి సనన్ సంచలన వ్యాఖ్యలు



భారతీయ చిత్ర పరిశ్రమలో దశాబ్దాలుగా కొనసాగుతున్న లింగ వివక్ష, పారితోషికాల అసమానతలపై బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కృతి సనన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. గ్లామర్ ప్రపంచం వెనుక ఉన్న చేదు నిజాలను ఆమె ఎంతో ధైర్యంగా బయటపెట్టారు. చలనచిత్ర నిర్మాణంలో బడ్జెట్ పరిమితులు వచ్చినప్పుడు, నిర్మాతలు మొట్టమొదట హీరోయిన్ల పారితోషికాలకే కోతలు విధిస్తున్నారని కృతి ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా బడ్జెట్‌లో సింహభాగం హీరోల రెమ్యూనరేషన్‌కే వెళుతున్నప్పటికీ, ఖర్చు తగ్గించాలనే ఆలోచన రాగానే కేవలం హీరోయిన్ల దగ్గరే ఎందుకు మొదలుపెడతారని ఆమె ప్రశ్నించారు. ఈ విషయంలో తాము ఎంతో పోరాటం చేయాల్సి వస్తోందని, నటీనటుల మధ్య ఈ స్థాయి వివక్ష చూపడం సరైనది కాదని ఆమె కుండబద్దలు కొట్టారు. కేవలం పారితోషికాల విషయంలోనే కాకుండా, షూటింగ్ సెట్స్‌లో కూడా హీరోయిన్లు ఎదుర్కొంటున్న చిన్నచూపు గురించి కృతి ప్రస్తావించారు. హీరో సెట్‌లోకి రాకముందే హీరోయిన్ రెడీగా ఉందా లేదా అని పదేపదే తనిఖీ చేస్తారని, హీరో వెయిట్ చేయకూడదనే ఉద్దేశంతోనే ఇలాంటి ఒత్తిడికి గురిచేస్తారని ఆమె పేర్కొన్నారు. నటీనటుల సమయానికి సమానమైన విలువ ఇవ్వకపోవడం చిత్ర పరిశ్రమలో ఉన్న లోతైన అసమానతలకు నిదర్శనమని ఆమె అభిప్రాయపడ్డారు. సమర్థవంతమైన నటనను ప్రదర్శిస్తూ, సినిమాల విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, హీరోయిన్లను కేవలం అదనపు ఆకర్షణగా చూడటం మానేయాలని కృతి సనన్ విజ్ఞప్తి చేశారు. పారితోషికం, గౌరవం విషయంలో సమానత్వం ఉండాలని ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు, పరిశ్రమలోని ఇతర నటీమణుల నుంచి కూడా మద్దతు పొందుతున్నాయి.

# ‘పెద్ది’ ట్రైలర్ డేట్ ఫిక్స్..

## మెగా మేనియాకు తెరలేచింది!




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ‘పెద్ది’ సినిమా నుంచి అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమా ట్రైలర్‌ను మే 18న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను విడుదల చేయడంతో సోషల్ మీడియాలో సందడి మొదలైంది. ‘ఉప్పెన’ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాను జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఒక రోజు ముందుగా, అంటే జూన్ 3న ప్రీమియర్ షోలు కూడా ప్రదర్శించనున్నారు. విభిన్నమైన కథాంశంతో, భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా సినిమాగా ‘పెద్ది’ ప్రేక్షకుల ముందుకు రానుంది.

Edited, Printed,Published and Owned by Vadla Madhusudhan chary, H. NO. 42-397 Anjaiah- Nagar, Behind Hanuman temple, ALLWYN COLONY Medchal Malkajgiri, Telangana 500037,
Printed at NALIVELLI EXPRESS, PUBLISHED FROM HNo1-1A9T-10,Main road, pattikonda kurnool, Andhrapradesh 518380, Cell.No.9966555449